ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజం

క్రమశిక్షణకు మారుపేరు సదానందం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రాపాక సదానందం బుధవారం పదవి విరమణ చేశారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి అని పదవిలో ఉన్నత కాలం ఉద్యోగి చేసిన సేవలు పేరు ప్రత్యేకతలు తీసుకు వస్తాయని మండల విద్యా శాఖ అధికారి రంగయ్య అన్నారు.



వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో గెజిటెడ్ ప్రధానో పాధ్యా యుడిగా విధులు నిర్వహిస్తున్న రాపాక సదానందం బుధవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి కమాండర్ మనుజేందర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులు గౌరవ వందనం చేస్తూ డప్పు వాయి ద్యాలతో, పూల మాలలు వెదజల్లుతూ సాదారంగా పాఠశాలలోకి ఆహ్వా నించారు. అనంతరం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు రమణారావు అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి మండల విద్యాశాఖ అధికారి రంగయ్యతో పాటు టీచర్స్ యూనియన్ సంఘాల నాయకులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరై మాట్లాడారు. సదానందం ప్రధానోపాధ్యాయుడిగా సర్వీస్‌లో ఉన్నంతకాలం విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కషి చేశారని కొనియాడారు. ప్రధానో పాధ్యాయుడుగా పాఠశాలను క్రమశిక్షణలో నడుపుతూ ఉపాధ్యాయులకు దిక్సూచిలా వ్యవహరిస్తూ పాఠశాల అభివద్ధికి నిరంతరం శ్రమించే వారని కొనియాడారు. అనంతరం జిల్లాలోని పలు పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు హాజరై ఈ కార్యక్రమానికి హాజరై శాలువాలతో పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు మనుజేందర్‌రెడ్డి, కార్యదర్శి అశోక్, వర్ధన్నపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కుమారస్వామి, రాజేశ్వర్ రావు, మదన్మోహన్, లలిత్ కుమార్, అశోక్, కళ్యాణి, సునీత, పిఆర్‌టియు టి ఎస్ మాజీ మండల అధ్యక్షుడు తాటిపాముల రమేష్, శ్రీనివాస్, విజయ భాస్కర్ రావు పాల్గొన్నారు.

ఇసుక లారీలను నియంత్రించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మంగపేట

రోడ్డుపై ఇష్టానుసారంగా లారీలను నిలిపి ప్రజా రవాణాకు భంగం కలిగిస్తున్న ఇసుక లారీలను నియంత్రించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జగటి చిన్నా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలోని చుంచుపల్లి ఇసుక క్వారీ నుంచి వందలాది లారీలు వెళుతుండడంతో రాజుపేట నుంచి మల్లూరు వరకు తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అవుతుందని ఆరోపించారు.



క్వారీ నిర్వాహకులు నిబంధనలను తుంగలో తొక్కి రోడ్డు పక్కనే ఇసుకను నిలువ చేయడమేగాక రోడ్డుపై లారీలను నిలిపి లోడ్ చేస్తున్నా ఏ అధికారికి కనిపించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. వందలాది లారీలు రోడ్డుపై నిలిపివేయడం వల్ల వన్‌వే దారిపై ప్రయాణం ప్రాణ సంకటంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ బస్సుల్లో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సమయానికి పాఠశాలకు వెళ్ళ లేకపోతున్నారని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి కోసం అంబులెన్స్ వెళ్ళాలన్న ఇసుక లారీల వల్ల సమయానికి వెళ్లి వారి ప్రాణాలను రక్షించడం కష్టమేనని అన్నారు. విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి ఇసుక లారీలను నియంత్రించడంతో పాటు నిబంధనలను ఉల్లంఘిస్తున్న క్వారీ నిర్వహకులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని చిన్నా డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందించాలి

ఆర్ఎస్పీ డిమాండ్

నవతెలంగాణ-పర్వతగిరి

ఇటీవల కురిసిన వర్షాలకు ఇండ్లు కూలిన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని ఆర్ఎస్‌పి జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ డిమాండ్ చేశారు. మండ లంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన బైరి చిన్న కొమురయ్య ఇల్లు వర్షాలకు కూలి పోవడంతో బైరి చిన్న కొమురయ్య కుటుంబాన్ని బుధ వారం పరా మర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా గత 15రోజుల నుండి వర్షాలు కురవడంతో అనేక గ్రామాల్లో ఇల్లు కూలిపోయిన కుటుంబాలకు ప్రభు త్వము తక్ష ణమే గుర్తించి ఇల్లు కూలిపోయిన కుటుంబానికి రూ. పదివేలు,



50కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఆదుకోవాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌ను కలవనున్నట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బాధ్యుడు బైరి చిన్న కొమురయ్య, వడ్లకొండ గ్రామస్తులు పాయిలి సత్తయ్య, మందాపురం మల్లయ్య, రంగు సమ్మయ్య, ఊరుగొండ మల్లేష్, వల్లందాసు యాకయ్య, చిన్న ఐలయ్య పాల్గొన్నారు.

టీటీడబ్ల్యూ ఆర్ఎస్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-పర్వతగిరి

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల సోమారం, పర్వతగిరి మండలంలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో గల సీట్ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారి తుమికి వేంకటేశ్వరరాజు బుధవారం తెలిపారు. ఆసక్తి అర్హతగల విద్యార్థినులు అప్లై చేసుకోవాలని కోరారు. 5వ తరగతిలో-05, 6వ తరగతిలో -01, 7వ తరగతిలో-01, 8వ తరగతి లో -02, ఎంపీసీ మొదటి సంవత్సరంలో -02 ఉన్నాయని పేర్కొన్నారు. అప్లై చేసుకునే విద్యార్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో తేదీ 02-08-2024 ఉదయం 10గంటల లోపు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల (సోమరం) పర్వతగిరిలో సంప్రదించగలరని తెలిపారు.

వ్యవసాయాన్ని పండుగ చేస్తున్న కాంగ్రెస్

జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి

నవతెలంగాణ-మంగపేట

రైతులకు అండగా నిలబడి దండగలా పడి ఉన్న వ్యవసాయ రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పండుగలా చేస్తుందని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. రెండో విడత రుణమాఫీ సంద ర్భంగా ఆయన స్థానిక కాంగ్రెస్ నేతలు, రైతులతో కలిసి మండలంలోని అకినేపల్లి మల్లారం, టీ కొత్త గూడెం జంట



గ్రామాల కూడలి వద్ద బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ మొదటి విడత లక్ష రూపాయల వరకు, రెండో విడత ఒక లక్ష యాభై వేల రూపాయల వరకు రుణమాఫీ చేయటం పూర్తయిందని, త్వరలోనే రెండు లక్షల రూపాయల లోపు వరకు ఉన్న వ్యవసాయ రుణాలను కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేస్తుందని సాంబశివరెడ్డి అన్నారు. అనంతరం ప్రభుత్వం విధానాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు తినిపించి బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి పాడి దామోదర్ రెడ్డి షేక్ మదర్ సాహెబ్ పాడి హేమంత్ రెడ్డి దూలిపాల బాలకష్ణ షేక్ మోయినుద్దీన్ తొండపు సంజీవరెడ్డి కటుకూరు శేషయ్య పొడుతూరి వరదయ్య గిద్ద వరుణ్ దినసరపు రమణారెడ్డి చెట్టుపల్లి గంగరాజు నాసిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలి: ఇస్సార్ ఖాన్

నవతెలంగాణ-మంగపేట

ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆప్ ద్వారా నిర్వహించే ఆన్లైన్ ఓటింగ్‌లో మండల యువత తనకు మద్దతు తెలిపి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా పని చేసేందుకు అవకాశం కల్పించాలని యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్ష బరిలో నిలిచిన అభ్యర్థి ఇస్సార్ ఖాన్ కోరాడు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇసార్ ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుతం యూత్ కాంగ్రెస్ సభ్యత్వాలు నడుస్తున్నందున యూత్ కాంగ్రెస్ నాయకులు సభ్యత్వ నమోదులో క్రియ శీలకంగా వ్యవహరించాలని కోరాడు. బుధవారం మంగపేట మండలంలో సభ్యత్వ నమోదును ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 4వ తేదీ నుండి ఆన్లైన్ యాప్ ద్వారా జరిగే ఓటింగ్‌లో తనను బలపరిచి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా గెలిపించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండీ ఖలీద్, భానుచందర్, కురుసం రమేష్, చెట్టుపల్లి ముకుంద, బాడిషా ఆదినారాయణ, తిరుపతి, ఎడ్ల నరేష్, మద్దెల ప్రవీణ్, మూగల చంటి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
గురువారం ఆగస్టు 01, 2024
www.navatelangana.com

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి

మరమ్మతులుంటే వెంటనే చేయించాలి

ఐటీడీఏ పీఓ చిత్రామిశ్ర

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)



కళాశాలలు, పాఠశాలలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, మరమ్మతులుంటే వెంటనే చేయించాలని అధికారులు, కళాశాల నిర్వాహకులను ఐటీడీఏ పీఓ చిత్రామిశ్ర ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను పీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవనం, కాంప్లెక్స్, ల్యాబ్‌లు, క్లాస్ రూమ్‌లు, డైనింగ్ హాల్, డార్మిటరీలను పరిశీలించారు. పైకప్పు లీకేజీ, విద్యుదీకరణ, తాగునీటి సరఫరా ఏర్పాట్లలో కీలకమైన మరమ్మతు పనులు చేయాలని ఈఈ వీరభద్రాన్ని పీఓ ఆదేశించారు. యూనిఫాంలు, పుస్తకాలు, నోట్ బుక్‌లు, స్టడీ మెటీరీయల్, ల్యాబ్ పరికరాలు సమకూర్చుకోవాలన్నారు. ఏదైనా సామాగ్రి కావాల్సి ఉంటే వెంటనే తన దష్టికి తీసుకురావాలన్నారు. పీఎం ఆర్‌సీ భవనంలో హెచ్ఎస్‌టీసీ మాలీలతో క్లియన్ చేయించాలన్నారు. ఆమె వెంట ఈఈ వీరభద్రం, ఎస్ఓ రాజ్‌కుమార్ ఉన్నారు.

కొన్నింటికీ మోదం.. కొన్నింటికీ ఖేదం

పలు సొసైటీలకు వర్తించని రుణమాఫీ

బంగారు ఆభరణాల రుణాలకు 'మాఫీ' ఇచ్చేనా..?

సీడెడ్ సొసైటీల్లో అగమాగం..

పెగడపల్లి సొసైటీలో 'ఒకే ఒక్కడు'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకాన్ని నేటికీ బంగారు ఆభరణాలకు వర్తింపచేయక పోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఉమ్మడి వరంగల్‌లో తొలి విడతలో రుణమాఫీ వర్తించని సీడెడ్ సొసైటీలలో చాలా సొసైటీలకు రెండో విడత రుణమాఫీ నిధులు జమ అయ్యాయి. మరికొన్నింటికీ జమ కాలేదు. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవు తున్నారు. ఇదిలావుంటే రైతులు బంగారు ఆభరణాలపై తీసుకున్న రుణాలకు రుణమాఫీ వర్తిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం రుణమాఫీ వర్తించకపోయినా, రైతులు దీనిపై ఆశాభావంతో వున్నారు. జనగామ జిల్లా కొడకండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులందరూ అత్యధికంగా బంగారు ఆభరణాలను తనఖాపెట్టి రుణాలు తీసుకుంటున్నారు. ఇందులో పంట రుణాలు ఇవ్వరు. ఈ సొసైటీ ఎస్‌బీఐకి అనుబంధంగా వుండడంతో ఆ బ్యాంకు పంట రుణాలివ్వడం లేదు. దీంతో కొడకండ్ల సొసైటీకి రుణమాఫీ వర్తించలేదు. బంగారు ఆభరణాలను తనఖా పెట్టి రుణాలు తీసుకున్న 150మంది రైతుల జాబితాను సొసైటీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించినా, నేటికీ రెండు విడతల్లోనూ రుణమాఫీ కింద నిధులు జమ కాలేదు. ఇందులోనూ కేవలం 80మంది రైతులకు మాత్రమే పట్టాదారు పాసుపుస్తకాలున్నాయి. 150మంది రైతులకు రుణమాఫీ వర్తిస్తే రూ.2కోట్లు సొసైటీకి జమయ్యే అవకాశముంది. పట్టాదారు పాసుపుస్తకాలున్న 80మంది రైతులకే వర్తింపచేస్తే కేవలం రూ.1కోటి సొసైటీకి జమవుతుంది. ఈ సొసైటీలో 2,650 మంది రైతులు సభ్యులుగా వున్నారు. ఈ సొసైటీలో 2008లో 16మంది ఉద్యోగులుండగా, ఇప్పుడు ఆ సంఖ్య ముగ్గురికి తగ్గింది. 2005 నుండి ఇక్కడ సొసైటీ నుండి పంట రుణాలు ఇవ్వడం బందయ్యింది. హన్మకొండ జిల్లాలోని పెగడపల్లి సొసైటీలో ఐఒబీ బ్యాంకు అనుబంధంగా పని చేస్తుంది. ఈ సొసైటీలో 1,500 మంది రైతులుండగా, 1,012మంది రైతులకు రుణమాఫీ వర్తించాల్సి వుండగా, కేవలం ఒకే ఒక్క రైతుకు రూ.50వేలు మాఫీ అయ్యింది. వంగపహాడ్‌లో తొలివిడతలో రుణమాఫీ కింద నిధులు జమ కాలేదు. రెండో విడతలో రూ.1.26 కోట్లు సొసైటీకి జమ అయ్యాయి. అయితే లబ్దిదారుల జాబితాలు రాలేదు. మహబూబాబాద్ జిల్లాలో తొలివిడత రుణమాఫీ వర్తించని కురవి, గుండ్రాతిమడుగు సొసైటీలకు రెండో విడతలో రుణమాఫీ నిధులు జమయ్యాయి.



హన్మకొండ : జిల్లాలో పరకాల, సింగారం, పెగడపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు రుణమాఫీ పథకం వర్తించలేదు. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సొసైటీలన్నీ సీడెడ్ సొసైటీలే కావడం గమనార్హం. ఈ సొసైటీలను వాణిజ్య బ్యాంకులు దత్తత తీసుకున్నాయి. పరకాల సొసైటీని ఎస్‌బీఐ దత్తత తీసుకుంది. పెగడపల్లి సొసైటీని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు (ఐఒబి) దత్తత తీసుకుంది. తొలి విడత, రెండో విడతల్లోనూ ఈ సొసైటీకి రుణమాఫీ వర్తించలేదు. ఇదిలావుంటే ఈ సొసైటీలో ఒకే ఒక్క రైతుకు రూ.50 వేలు రుణమాఫీ అయినట్లు ఐఒబీ అధికారులు చెప్పినట్లు సొసైటీ సిఇఓ యశ్వంత్ 'నవతెలంగాణ'కు తెలిపారు. తొలివిడతలో హన్మకొండ జిల్లాలో పరకాల, సింగారం, పెగడపల్లి, వంగపహాడ్ సొసైటీలకు రుణమాఫీ కింద నిధులు జమ కాలేదు. వంగపహాడ్ సొసైటీకి రెండో విడతలో రూ.1.26 కోట్ల నిధులు జమ అయ్యాయి.

వరంగల్ : జిల్లాలో తొలి విడతలో దుగ్గొండి, చెన్నారావుపేట, కాపులకనపర్తి, ఊకల్, వరంగల్ సంఘాలకు రుణమాఫీ వర్తించలేదు. రెండో విడతలో దుగ్గొండి, చెన్నారావుపేట, ఊకల్, వరంగల్ సొసైటీలకు రుణమాఫీ నిధులు జమ అయ్యాయి. దుగ్గొండి సొసైటీకి రూ.1.70 కోట్లు, ఊకల్‌కు రూ.12 కోట్లు, చెన్నారావుపేటకు రూ.13 కోట్లు, వరంగల్ సొసైటీకి రూ.1.20 కోట్లు నిధులు జమ అయ్యాయి. ఐఒబి బ్యాంకు దత్తత తీసుకున్న కాపులకనపర్తి సొసైటీకి మాత్రం రుణమాఫీ వర్తించలేదు. ప్రీ ఆడిట్ చేసినా వడ్డీ అధికంగా నమోదు కావడంతో మళ్లీ సర్దుబాటు చేసి పంపాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు సమాచారం.

జనగామ : జిల్లాలో కొడకండ్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘానికి రుణమాఫీ వర్తించలేదు. ఈ సొసైటీలో 2,650 మంది సభ్యులున్నారు. ఇక్కడ బంగారు ఆభరణాలపైనే ఎక్కువ రుణాలు తీసుకుంటారు. పంట రుణాలుండవు. ఈ సొసైటీకి రుణమాఫీ వర్తించలేదు. 2005 నుండి ఈ సొసైటీలో పంట రుణాలు ఇవ్వడం లేదు. ఈ సొసైటీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అనుబంధంగా వుంది. బ్యాంకు ఇచ్చిన పంట రుణాలను రైతులు చెల్లించక పోవడంతో బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వడం లేదు. దీంతో సొసైటీలో పంట రుణాలకు బదులు బంగారు ఆభరణాలపై రుణాలు ఇచ్చేలా నియమ, నిబంధనలను మార్చుకున్నారు. ప్రస్తుతం 150 మంది రైతుల జాబితాను సొసైటీ రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. బంగారు ఆభరణాలపై ఇచ్చిన రుణాలను కూడా ఈ రుణమాఫీ పథకాన్ని వర్తింపచేస్తే 150 మందిలో పట్టాదారు పాసుపుస్తకం కలిగి వున్న 80 మంది రైతులకు రుణవిముక్తి కలిగే అవకాశముంది. కల్లెం, నిడిగొండ సొసైటీలకు తొలి విడత రుణమాఫీ నిధులు రాలేదు. రెండో విడతలో నిడిగొండ సొసైటీకి రుణమాఫీ నిధులు జమయ్యాయి.

మహబూబాబాద్ : జిల్లాలో రుణమాఫీ పథకం కింద తొలి విడత రుణమాఫీ కురవి, గుండ్రాతిమడుగు సొసైటీలకు వర్తించలేదు. రెండో విడతలో భాగంగా కురవి సొసైటీకి రూ.2.05 కోట్లు, గుండ్రాతిమడుగు సొసైటీకి రూ.2.37 కోట్లు జమ అయ్యాయి.

భూపాలపల్లి : జిల్లాలో గణపురం సొసైటీలో మాత్రమే రుణమాఫీ వర్తించ లేదు. గణపురం సొసైటీకి రుణమాఫీ నిధులు జమ కాలేదు. 2018 సెప్టెంబర్ నాటికే ఈ సొసైటీలో పంట రుణాల రెనివల్ ముగిసింది. మరోమారు రుణాలను రెనివల్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు 2018 డిసెంబర్ 12వ తేదీ నుండి 2023 డిసెంబర్ 9వ తేదీ మధ్యన రుణమాఫీ వర్తించే అవకాశం వుండేది.

ములుగు : జిల్లాలో ఇంచర్ల, పాలంపేట, లక్ష్మీదేవిపేట సొసైటీలకు రుణమాఫీ వర్తించలేదు. ఈ సొసైటీలన్నింటినీ ఎస్‌బిఐ దత్తత తీసుకుంది.

బంగారు ఆభరణాలకు రుణమాఫీ వర్తింపుంది

కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి (వరంగల్ డిసిసిబి వైస్‌ఛైర్మెన్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శక సూత్రాల ప్రకారం బంగారు ఆభరణాలకు రుణమాఫీ వర్తింపు ఇస్తారని భావిస్తున్నాం. మా కొడకండ్ల సొసైటీలో చాలా ఏండ్ల నుండే పంట రుణాలివ్వడం రికవరీ లేదనే పేరిట ఎస్‌బీఐ బంద్ పెట్టింది. ఎన్నిసార్లు కోరినా, వారు పంట రుణాలు ఇవ్వడానికి ముందుకు రాలేదు. దీంతో వారిపై ఆధారపడకుండా బంగారు ఆభరణాలపై రుణాలివ్వడం ప్రారంభించాం. సొసైటీకి ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు కల్పించడానికి కొడకండ్లలో ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయడం జరిగింది. మరో రైస్‌మిల్లును ఏర్పాటు చేసి,



బియ్యం వ్యాపారం చేసి సొసైటీని ఆర్థికంగా బలోపేతం చేసే ప్రయత్నం చేస్తున్నాం. బంగారు ఆభరణాలపై రుణాలు తీసుకున్న రైతుల జాబితాను అధికారులకు పంపాము. త్వరలోనే రుణమాఫీ వస్తుందని ఆశతో వున్నాం.

సీకేఎం ఆసుపత్రిలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా సీకేఎం ఆసుపత్రిలో వెంటనే మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ ముఖ్యంగా బాలింతలకు బాలింతల కిట్టు అందించడం లేదని, తద్వారా ప్రసూతి అయిన మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీకేఎం హాస్పిటల్లో పేషెంట్లకు మంచినీరు లేక ప్రైవేటుగా బయట నుంచి నీరు కొనుక్కుంటున్నారని, వెంటనే మినరల్



వాటర్ ప్లాంట్‌ను ముందు భాగంలో ఏర్పాటు చేయాలని కోరారు. గర్భిణీ స్త్రీలు డెలివరీ అవుతున్న సమయంలో రక్తం లేక ఎంజీఎం హాస్పిటల్‌కి వెళ్లి తెచ్చుకునే లోగా పేషెంట్లు ప్రాణాపాయ స్థితిలో పడుతున్నారని రోగులు ఆవేదన తమ బందానికి వ్యక్తం చేశారని చెప్పారు. హాస్పిటల్లో రోగులకు సరైన మందులు లేక అలాగే స్కానింగ్ కొన్ని సందర్భాల్లో బయటికి రాస్తున్నారని రోగులు తమ దష్టికి తీసుకువచ్చారని కలెక్టర్ దష్టికి తీసుక వెళ్లినామని అన్నారు. అలాగే ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ తక్కువగా ఉన్నందున అనేక సౌకర్యాలు కుంటు పడుతున్నాయని అన్నారు. సీకేఎం ఆసుపత్రిలో నెల కొన్న ఈ సమ స్యలపై ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక నిధులు కేటాయించి సమస్యలు పరి ష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్య క్రమంలో జిల్లా కమిటీ సభ్యులు టీ భవాని,బి సంగీత, రేణుక, ఎండీ బేగం, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామాల్లో కేంద్ర బృందం పరిశీలన

3వ రోజు ప్రభుత్వ శాఖలను పరిశీలించిన బృందం సభ్యులు

రైతు బంధు, బీమా పథకాలపై ప్రత్యేక అభిప్రాయ సేకరించిన కేంద్రం

నవతెలంగాణ-పర్వతగిరి

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ సెక్రటేరియట్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బందం ఉత్తమ గ్రామాల సందర్శనలో భాగంగా మూడవరోజు బుధవారం వర్ధన్నపేట మండలం ఇల్లందలో వ్యవసాయ మార్కెట్ ను సందర్శించారు. రైతు వేదిక రైతులతో



సమావేశమై రైతు బంధు, రైతు బీమా పథకాలపై రైతులతో మాట్లాడారు. మార్కెట్ నిర్వహణపై పలు సందేహాలను అడిగి నివత్తి చేసుకున్నారు. గత సంవత్సరం కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. 436 మంది రైతుల నుండి 17వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఏపీఎం వేణు తెలిపారు. అంగన్వాడీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తోపాటు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి పరిశీలించారు. సాయంత్రం జెడ్ పి సీఈఓ రామ్‌రెడ్డితో కలిసి సీనియర్ సిటిజన్ కలిసి గ్రామ చరిత్ర (పూర్వపరాలను)ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ ఎంపీఈఓ ధనలక్ష్మి, ఏపీఎం వేణు, ఏఓ, సీసీ గోలి కొమరయ్య, ఈసీ రాజు, ఏఈఓ చందన, మార్కెట్ సెక్రటరీ పంచాయతీ కార్యదర్శి రామారావు, మాజీ సర్పంచ్ పెంచికల కుమారస్వామి, వీఓఏలు శోభ, స్రవంతి, రమ్య, రమ ఏఎన్ఎంలు ఆశ అంగన్వాడి కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే వ్యాధుల నిర్మూలన ప్రచారకర్తలు

బయాలజిస్ట్ మాధవరెడ్డి

జీడబ్ల్యుఎంసీ, హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహణ

నవతెలంగాణ-వరంగల్

విద్యార్థులే వ్యాధుల నిర్మూలన ప్రచారకర్తలని వరంగల్ మహానగర పాలక సంస్థ బయాలజిస్ట్ మాధవరెడ్డి అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా పరిధి హనుమకొండలోని మర్కజీ హైస్కూల్‌లో విద్యార్థులకు డెంగీ మలేరియా వ్యాధుల నిర్మూలన అవగాహన కోసం జీడబ్ల్యూఎంసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బయాలజిస్ట్ మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లలకు సీజనల్ వ్యాధుల పట్ల



అవగాహన కలిగించాలని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. దోమలు, ఈగలు వంటి చిన్న ప్రాణులే మనుషులకు పెద్ద నష్టాన్ని కలుగ జేస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో పిల్లలు ప్రధాన పాత్ర పోషిస్తారని అన్నారు. మెటర్నిటీ వైద్యురాలు డాక్టర్ గీత మాట్లాడుతూ డెంగీ సంబంధిత లక్షణాలు ఉంటే సకాలంలో వైద్యం అందించడం ద్వారా ప్రాణాలు కాపాడ వచ్చునని తెలిపారు. అనంతరం డెంగీ మలేరియా నిర్మూలించాలని కోరుతూ బ్యానర్ లు ప్లకార్డులు ప్రదర్శిస్తూ విద్యార్థిని విద్యార్థులు మలే రియా శానిటేషన్ సిబ్బంది అధికారులు అవగా హన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, హెల్త్ ఇన్స్పెక్టర్ బలభద్ర రవి, ప్రధానోపాధ్యాయులు జీవి రామారావు ఏఎన్ ఓ డా.వాసు హెల్త్ అసిస్టెంట్ చీకటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల విన్నూత ఏర్పాట్లు

నవతెలంగాణ-గోవిందరావుపేట

రోడ్డు ప్రమాదాల నివారణకు పసర పోలీసులు వినూత్న ఆలోచనతో ఏర్పాట్లు చేశారు. గతంలో పసర పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమలగడ్డ క్రాస్‌రోడ్ వద్ద తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతుండేవి. గతంలో ప్రాణ నష్టం కూడా సంభవించిన సందర్భాలు ఉన్నాయి. అయితే రోడ్ డివైడర్ ప్రారంభవటం, రాత్రిపూట ఎలాంటి లైట్ లేకపోవటం, ప్రమాదం జరగటానికి ఎక్కువ



అవకాశం ఉన్నందున ప్రమాదాలు తగ్గించుట కొరకు సీఐ రవీందర్ , ఎస్సై కమలాకర్ కలిసి విన్నూతంగా ఆలోచించి బుధవారం ట్రాక్టర్ పాత టైర్‌కు రేడియం స్టికెర్స్ అంటించి రోడ్ డివైడర్ ప్రారంభంలో ఏర్పాటు చేశారు. దీంతో రాత్రిపూట వాహనాల లైట్ వెలుగులతో రేడియం స్టికెర్స్ మెరుస్తుండటంతో ప్రమాదాలు తగ్గటానికి అవకాశం ఉందని సీఐ రవీందర్ తెలిపారు.ప్రమాదాల నివారణకు పోలీసుల ఆలోచనలను వాహనదారులు స్వాగతించారు. రహదారి వెంట ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టలని ప్రజలు కోరుతున్నారు.

అత్యుత్తమ సేవలతోనే మంచి గుర్తింపు

ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ వినయ్ కుమార్

ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టిరవి

నవతెలంగాణ-ములుగు

ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే అధికారులకు మంచి గుర్తింపు వస్తుందని వినయ్ కుమార్, చీఫ్ మేనేజర్, ఎస్‌బిఐ., ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టి.రవి పేర్కొ న్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఐ మొదటి అంతస్తులో జరిగిన ఎల్డిఎం



టి.రాజ్ కుమార్ పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి వినయ్‌కుమార్, చీఫ్ మేనేజర్, ఎస్‌బిఐ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టి.రవి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్, చీఫ్ మేనేజర్, ఎస్‌బిఐ., ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టి.రవి మాట్లాడుతూ రాజ్‌కుమార్ అత్యుత్తమంగా పనిచేసి మంచి గుర్తింపు సాధించారని పేర్కొన్నారు. రాజ్‌కుమార్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. దంపతులను, బ్యాంకు అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిజిఎస్ ప్రవీణ్, ఆర్ఎస్ శ్రీనివాస్, అన్ని బ్యాంకుల బిఎమ్‌లు, హైదరాబాద్, లండన్ నుంచి రాజ్‌కుమార్ బంధువులు, స్నేహితులు హాజరయ్యారు.

యువత సన్మార్గంలో పయనించాలి : సీఐ

నవతెలంగాణ-మంగపేట

ఆధునిక సమాజంలో యువత చెడు మార్గంలో పయనించి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఏటూరు నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎక్కటి సరోజిని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు వాటి పరిణామాలు అనే



అంశంపై అవగాహన సదస్సును కళాశాల ప్రధాన చార్యులు గూళ్ల వెంకటయ్య అధ్యక్షతన మంగపేట పోలీసులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ అనే మత్తు పదార్థం ఈనాడు గ్రామీణ ప్రాంతాల్లో సైతం వేగంగా విస్తతంగా వ్యాప్తి చెందుతూ ఎంతోమంది యువకుల జీవితాలను నాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి మత్తు పదార్థాలకు బానిసైతే జీవితంలో కోలుకోలేరని కావున యువత డ్రగ్స్ వంటి చెడు పదార్థాలకు దూరంగా ఉండి సన్మార్గంలో ప్రయాణించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు మాదకద్రవ్యాలు వాటి ప్రభావాలు అనే అంశంపై వ్యాసరచన పోటీని నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పివిఆర్ సూరి కళాశాల అధ్యాపకులు రేణుకా దేవి జ్యోతిర్మయి సంతోష్ కుమార్ అనిల్ కుమార్ నాయక్ లక్ష్మణ్ శ్రీనివాస్ రాజు వందన వైష్ణవి బోధనేతర సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

దోమ తెరలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-వాజేడు

వర్షాకాలంలో దోమల వద్ధి వుండి, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున గుడిసె వాసులకు ప్రతి కుటుంబానికి దోమతేరలు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గుడిసె వాసుల కేంద్రం వద్ద వాజేడు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి కొమరం మహేందర్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం సీపీఐ (ఎం) మండల కార్యదర్శి



కొప్పుల రఘుపతి మాట్లాడుతూ గత పది నెలలుగా ఎన్నో ఇబ్బందులు పడుతూ, గుట్ట ప్రాంతంలో నివాసం ఉంటున్న గుడిసె వాసులకు, వర్షాకాలం సీజన్ లో వచ్చే వ్యాధుల రక్షణ కొరకు దోమతెరలు పంపిణీ చేసి, గుడిసె వాసులను విష జ్వరాల నుండి రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు జజ్జరి దామోదర్, గుగ్గిళ్ళ దేవయ్య, బచ్చల కష్ణ బాబు, బచ్చల సౌమ్య, శాంతకుమారి పాల్గొన్నారు.



అసెంబ్లీలో సీఎం ఇండ్ల స్థలాలపై ప్రకటన చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సీపీఐ భారీ ధర్నా

నవతెలంగాణ-సుబేదారి

పేదలు ఇండ్ల స్థలాల కోసం ఇంకెన్నాళ్లు నిరీక్షించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ప్రశ్నించారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి తరలి వచ్చిన పేదలను ఉద్దేశించి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని దుస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూంలు కట్టించి ఇస్తామని తీవ్ర నిర్లక్ష్యం చేసినందువల్లే అధికారం కోల్పోయిందని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్లస్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయచూపడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇండ్ల స్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పేద ప్రజలకు పక్కా ఇండ్ల నిర్మాణంకు నిధులను కేటాయించి తన వంతు బాధ్యతగా నెరవేర్చాలని, కానీ కార్పొరేట్ శక్తులు, పెట్టుబడి దారులపై ఉన్న ప్రేమ కేంద్ర ప్రభుత్వానికి పేదల సంక్షేమంపై లేదన్నారు. ఈ ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఎస్. అశోక్ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్, ఏశబోయిన శ్రీనివాస్, కొట్టెపాక రవి, నకీర్తి ఓదెలు, కండె నర్సయ్య, కొట్టె వెంకటేష్, కామెర వెంకటరమణ, అంబి సాంబయ్య, సుదర్శన్, శంకర్ నాయక్, పూర్ణచందర్, గుంటి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు సాధించుకునే వరకు పోరాడుతాం

గుడిసె వాసుల రిలే నిరాహార దీక్షలు

గుడిసె వాసుల అధ్యక్షులు ఓరుగంటి స్వామి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



హనంకొండ లో అంబేద్కర్ నగర్లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కొరకు అంబేద్కర్, జితేందర్ సింగ్ నగర్ గుడిసే వాసుల రిలే నిరాహార దీక్షలకు ముఖ్య అతిథులుగా ఎస్సీ ఆర్పీఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు పీనపల్లి కొమురయ్య, జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాడపాక పరంజ్యోతి గుడిసె వాసుల రిలే నిరాహార దీక్షలు బుధవారం హనుమకొండ ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ముందు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ జితేందర్ సింగ్, బాలసముద్రంలో సర్వేనెంబర్ 1066 లో గత 50 సంవత్సరాల క్రితం అంబేద్కర్ నగర్ జితేందర్ సింగ్ నగరాల పేర్లతో దాదాపు 600 కుటుంబాలు పేద ప్రజలు జిల్లాలలో వివిధ ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ గుడిసెలు వేసుకుని జీవించుచుండగా 2012 లో అప్పటికేంద్ర ప్రభుత్వం రాజీవ్ ఆవాస్ యోజన పథకం తీర్చుకోవచ్చు స్థానిక ప్రజలను గ్రేటర్ మున్సిపల్ ఆధ్వర్యంలో సర్వే చేసి లిస్టు తయారు చేశారు. బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే నిర్వియోగం చేయడం జరిగింది. జితేందర్ సింగ్ అంబేద్కర్ గుడిసె వాసుల అధ్యక్షులు ఓరుగంటి స్వామి, ఎర్ర చంద్రమౌళి మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణం పథకం అమలు చేసే సమయంలో తెలంగాణ ఉద్యమం ఉధతంగా సాగుతుండడం అప్పటి బి ఆర్ఎస్ అధినేత కేసిఆర్ తెలంగాణ వస్తే పేదలకు ఉచితంగా డబుల్ బెడ్ రూమ్ కట్టించి ఇస్తామని హామీ ఇవ్వడంలో అందరూ ఆశతో 2015 జనవరిలో డబుల్ బెడ్ రూమ్ పథకం ఒప్పుకోవడంతో అప్పటి జిల్లా కలెక్టర్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ హౌసింగ్ రెవిన్యూ డిపార్మెంట్లో సర్వే చేయించి లబ్ధిదారుల లిస్ట్ ప్రకటించారు. అప్పటి కలెక్టర్ హామీతో రెండు ప్రాంతాల ప్రజలు గుడిసెలు కాల్ చేసి స్థలం ప్రభుత్వానికి అప్పగించగా 2016 నిర్మాణం ప్రారంభించి 2018 లో పూర్తి చేశారు. కానీ డబుల్ బెడ్ రూములు స్థానిక ప్రజలకు పంపిణీ చేయలేకపోయారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు కావస్తున్నా ఇంకా ఎలాంటి హామీ దొరకపోవడంతో ఈనెల 31 నుండి ఆగస్టు 4 వరకు ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేయడానికి గుడిసె వాసులం అందరం వెంటనే డబుల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేయాలని డిమాండ్ తో పోరాటానికి సిద్ధపడ్డామన్నారు. ఈ కార్యక్రమంలో కోయడ కష్ణ, సౌరం రఘు, దరికి రాజేష్,ఎర్ర రూప, బొచ్చు సరోజన,మామిడిపల్లి సుధాకర్, సాయికుమార్ ఎండి హుస్సేన్, నర్సింగ్గం తేజావత్ బాలు, తదితరులు పాల్గొన్నారు.

ఆలం గ్యాస్ విడుదలతో ఎర్రబడిన వరినారు

భగీరథ గ్రిడ్ అధికారులకు విన్నవించుకున్న రైతు

పట్టించుకోని అధికారులు

నష్టపరిహారం చెల్లించాలని రైతు డిమాండ్

నవతెలంగాణ - శాయంపేట



ఇంటింటికి శుద్ధమైన తాగునీరు అందించేందుకు గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ప్రవేశపెట్టగా, నీటిని శుద్ధి చేసేందుకు వినియోగించిన ఆలం కెమికల్ తో కూడిన గ్యాస్ ను పంట పొలాల మీదుగా విడుదల చేయడంతో రెండు ఎకరాల 30 గుంటల సాగు కోసం పోసుకున్న నారు కొసలు ఎర్రబడిపోయి వాడిపోయాయి. ఈ విషయాన్ని పవర్ గ్రిడ్ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత రైతు చెక్క రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని జోగంపల్లి గ్రామానికి చెందిన చెక్క రవీందర్ పంప్ హౌస్ గ్రిడ్ పక్కన సర్వేనెంబర్ 352 లో 1 ఎకరం10 గుంటల భూమి, చలివాగు ప్రాజెక్టు శిఖంలో రెండు ఎకరాలు రోడ్డు పక్కన 10 గుంటల భూమి ఉన్నట్లు తెలిపారు. వర్షాకాలం సాగు కోసం 3 ఎకరాల 20 గుంటల భూమికోసం గ్రిడ్ పక్కన సన్న రకం 60 కిలోల విత్తనాలు, దొడ్డు రకం 50 కిలోల విత్తనాలను వరి నారుమడులు పోసినట్లు తెలిపారు. అతి త్వరలో నాట్లు వేయడానికి సిద్ధపడుతున్న తరుణంలో ఈనెల 25న భగీరథ పంప్ హౌస్ నుండి నీటిని శుద్ధి చేసే ఆలం వినియోగించిన కెమికల్ గ్యాస్ ను విడుదల చేయడంతో తన వరి నారు కొసలు మొత్తం ఎర్రబడిపోయి వాడిపోయినట్లు తెలిపారు. ఈ విషయాన్ని గ్రిడ్ అధికారులకు, పంప్ హౌస్ సూపర్వైజర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆలమ్ గ్యాస్ తో నష్టపోయిన వరి నారుకు రూ. 30 వేల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతు రవీందర్ కోరారు. పరిహారం చెల్లించినట్లయితే ధాన్యం విత్తనాలు కొనుగోలు చేసి వెదజల్లే పద్ధతిలో పంట సాగు చేసుకుంటానని తెలిపారు. బుధవారం భగీరథ గ్రిడ్ ఏఈ సందర్శించి నారు మడులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని డిఈ దష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు రైతు రవీందర్ తెలిపారు.

ధర్మారంలో కార్డెన్ సెర్చ్..

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-నడికూడ:



వరంగల్ సిపి అంబర్ కిషోర్ జ ఐపీఎస్ ఆదేశాల మేరకు పరకాల ఏసిపి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నడికూడ మండలం ధర్మారం గ్రామంలో బుధవారం ఉదయం కార్డెన్ సర్చ్ నిర్వహించారు. కాటన్ సర్చ్ నిర్వహించి 28 టూ వీలర్స్, మూడు ఆటోలు సరైన పత్రాలు లేని వాహనాలకు 13100 రూపాయల జరిమానా విధించారు. రెండు బెల్ట్ షాపులలో 4950 రూపాయల మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపి కిషోర్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాల పైన అవగాహన యువత గంజాయి వంటి మత్తు పానీయాలకు బానిసలు కావద్దని, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల సిఐ క్రాంతి కుమార్, ఆత్మకూరు సిఐ సంతోష్ కుమార్, శాంపేట సిఐ రంజిత్ కుమార్, పరకాల సబ్ డివిజన్ ఎస్సైలు, 30 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వంద పడకల ఆస్పత్రి పనులను త్వరగా చేపట్టాలి: కలెక్టర్



నవతెలంగాణ-పరకాల

పట్టణంలో రూ.35 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య బుధవారం సందర్శించి పరిశీలించారు .అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకై ఏర్పాటు చేస్తున్న ఆసుపత్రి నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసేలా సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. నిర్మాణ పనులు చేపట్టకపోవడం పై సంబంధిత కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. వెంటనే నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించి అనంతరం ఆస్పత్రి నిర్మాణ పనులు ఎంతవరకు అయ్యాయో ఆసుపత్రి భవనం అంతా క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డాక్టర్ కే నారాయణ, తహసిల్దార్ వెంకట భాస్కర్, ఎంపీడీవో ఆంజనేయులు ,ఏసిపి కిషోర్ కుమార్, ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ గౌతమ్, సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఏర్పాటు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం మండలంలోని మలక్పేట గ్రామంలో ఇందిరా మహిళా శక్తి స్కీం బ్యాంకు రుణాలు తీసుకొని కుటీర పరిశ్రమల ఏర్పాటు చేస్తున్నడంతో సందర్శించి వారి అభివద్ధికి పలు సూచనలను చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అందుకు అనుగుణంగా మహిళలు ప్రభుత్వం ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకునే విధంగా ఉండాలని అన్నారు. గ్రామ మహిళా గ్రూపు సంఘాల ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు, పాలకేంద్రం, పిండి గిర్ని, బట్టల తయారీకి సంబంధించిన ఎంటర్ప్రైజెస్ని ఏర్పాటు చేసుకొని కలిసికట్టుగా పనిచేస్తున్న తీరును అభినందిస్తూ ఈ గ్రూపు మహిళలకు కావలసిన సౌకర్యాలను వెంటనే కల్పించేలా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ నాగపద్మజాతో పాటు ఆర్డీవో డాక్టర్ కే నారాయణ ,వివిధ శాఖల అధికారులతో పాటు మహిళా సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నడికుడ మండలంలో కలెక్టర్ పర్యటన.

నడికుడ:

మండలంకలోని అనిత టైలరింగ్, పూజ స్టోర్స్ సందర్శించి అక్కడి సభ్యులతో ముఖాముఖిగా మాట్లాడుతూ వారి సమస్యలను, ఆదాయ వివరాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అడిగి తెలుసుకున్నారు. యూనిట్ సభ్యులు తప్పకుండా బ్రాండింగ్, యూనిట్ల ముందు వెంటనే బోర్డులు అమర్చాలని అన్నారు. మహిళా శక్తి గ్రూపులలో కొత్తవారిని చేర్పించే కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని, పరకాల డివిజన్ సంబంధించిన సభ్యులందరికీ ట్రైనింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నడికూడ తహసిల్దార్ కార్యాలయంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. తర్వాత జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన వాతావరణం మొక్కల నాటడం విద్యార్థుల బాధ్యత అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన 7, 8, 10వ తరగతి విద్యార్థు లకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం నడికుడ మండలంలోని కంటాత్మకూరు గ్రామంలోని అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాలను ప్రాథమిక ఉన్నత పాఠశాలల ను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా పూర్తిచేసిన పనులను పరిశీలించారు. ఏ ఏ పి ద్వారా మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలని, ఏమైనా పనులకు నిధులు కావాలంటే ప్రపోజల్స్ పంపించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి నాగ పద్మజ, ఆర్డిఓ నారాయణ, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాస్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హేమానాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన అధికారులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-నయీంనగర్



పదవీవిరమణ అనంతరం పోలీస్ అధికారులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి బుధవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని, పదవీవిరమణ చేస్తున్న అదనపు డీసీపీ రాగ్యానాయక్, ఇన్స్పెక్టర్ దామోదర్, ఎస్సైలు గాలిబ్ షరీఫ్, కుమార స్వామి,ఎ.ఎస్. ఐలు సుధాకర్, మక్బూల్ మోహినుద్దీన్, ప్రేమ్ సాగర్, ముసలయ్య, జైపాల్ రావు, వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ అంజయ్య లను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడంమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని, నేటి తరం పోలీసులకు వీరు స్ఫూర్తిగా నిలుస్తారని. ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని, పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ లు సంజీవ్ సురేష్కుమార్, ఏసీపీ అనంతయ్య, ఆర్.ఐలు శ్రీనివాస్,స్పర్జన్ రాజ్, సతీష్,ఆర్. ఎస్ఐ శ్రవణ్ కుమార్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్కుమార్తో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

యువతీ ఆత్మహత్య కేసులో నిందితుడి అరెస్ట్..

నవతెలంగాణ-దామెర



యువతి ఆత్మహత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసిన సంఘటన దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినది. పరకాల ఏసీబీ కార్యాలయంలో బుధవారం ఏసీపీ కిషోర్ కుమార్, సిఐ రంజిత్ రావు, ఎస్ఐ అశోక్ వివరాలను వెల్లడించారు. దామెర మండలము ఊరుగొండ గ్రామానికి చెందిన బొచ్చు పల్లవి వయసు 20 ఓ ప్రైవేటు కళాశాలలో నర్సింగ్ చేస్తుంది. ఈ క్రమంలో వీరి ఇంటి ముందు ఉండే జన్ను వినయ్ మీసేవ కేంద్రంలో ఆపరేటర్ గా పని చేస్తుంటాడు. ఇతనితో చనువు పెంచుకోగా ప్రేమకు దారి తీసినది ఈ నేపథ్యంలో పల్లవి నీ శారీరకంగా అనుభవించాడు. అనంతరం పెళ్లి చేసుకుందామని పల్లవి అడిగినప్పుడు సమాధానము దాటవేస్తూ ఉండేవాడు చివరగా పెళ్లి గురించి అడిగినప్పుడు పెళ్లి చేసుకోను అంటూ సమాధానం చెప్పాడు. పెళ్లి చేసుకోకపోతే చస్తానని చెప్పగా చనిపో అన్నాడు దీనితో మనస్థాపానికి గురైన పల్లవి జులై 22వ తేదీన రాత్రి సమయంలో గుర్తు తెలియని మందులను మింగి ఆత్మహత్య యత్నం చేసుకుంది .ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలుపగా వెంటనే కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ జూలై 28న మతి చెందినది. తన కూతురు పల్లవిని శారీరకంగా అనుభవించి మోసం చేసి ఆత్మహత్యకు కారణమైన జన్ను వినయ్ పై మతురాలు తండ్రి బొచ్చు అశోక్ ఫిర్యాదు చేయగా దామెర ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో నిందితుడు బుధవారము జన్ను వినయ్ దామెర పోలీస్ స్టేషన్ లో లొంగిపోగా అతనిని పరకాల కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు.

సమిష్టి కృషితోనే ముల్కనూర్ మహిళా సహకార డైరీ అభివృద్ధి..



ముల్కనూరు సొసైటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

సభ్యుల సమిష్టి కృషితోనే ముల్కనూర్ మహిళా సహకార డైరీ అభివృద్ధి పథంలో నడుస్తున్నదని ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు మహిళా సహకార డైరీ 22వ వార్షిక మహాసభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ డైరీ పరిధిలోని అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు వారి కుటుంబ సభ్యుల సహకారంతో ముందుకు సాగుతుందన్నారు. 23 సంవత్సరాలుగా 22వేల మంది సభ్యులు 2003 సంఘాలతో నడవడం సభ్యుల కృషికి నిదర్శనమన్నారు. నేటికీ సభ్యులు 100 కోట్ల లాభాలు పంచుకోవడం గొప్ప విషయం అన్నారు పశు పోషణలో జాగ్రత్తలు పాటిస్తూ అధిక లాభాలు వచ్చే గేదెపాలపై దష్టి సారించాలన్నారు డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ మాట్లాడుతూ 170 కోట్ల వ్యాపారం చేయగా 11 కోట్ల 57 లక్షల బోనస్ సభ్యులు అందుకుంటున్నారని అన్నారు డైరీ పరిధిలోని అన్ని సంఘాలను పటిష్టంగా నడిపిస్తూ ప్రతిరోజు పాల సేకరణ జరుగుతుందన్నారు పాల సేకరణ సౌలభ్యం కోసం నూతన సంఘాలు ఏర్పాటు కోసం డైరీ ప్రయత్నం చేస్తుందన్నారు పాడి పశువులు పెంచడంలో సభ్యులను చైతన్య పరుస్తూ పెంపకంపై ఆసక్తి కలిగేలా చొరవ చూపుతున్నామని అన్నారు జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక సేవలు ఉపయోగించడంలో సభ్యులు ఉత్సాహం చూపడంతో 94 లక్షల 26 వేలు 510 రూపాయలు సంఘాలకు సబ్సిడీ అందించడం జరిగిందన్నారు 19 పశు సంరక్షణ కేంద్రాల ద్వారా 18394 పాడి పశువులకు కత్రిమ గర్భధారణ సేవలు అందించడం జరిగిందన్నారు సంఘాల పరిధిలోని గ్రామాల్లో పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి టీకాలు నట్టల మందులు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు డైరీ నాణ్యత ప్రమాణాలు నూతన పద్ధతులు పాటిస్తూ పాల పదార్థాలు తయారు చేస్తూ అందించడం జరుగుతుందన్నారు పాల పరిమాణంలో ఉత్తమ సంఘం వంగర సహకార పద్ధతులలో భీమదేవరపల్లి సంఘంతో సభ్యుల లావాదేవీలు కాశ గూడెం పాడి పశువుల నిర్వహణలో ఉల్లంపల్లి సంఘ ఆర్థిక లావాదేవీలలో మరి పెళ్లి గూడెం సంఘాలకు ఉత్తమ సంఘాలుగా బహుమతులు అందించారు అనంతరం నూతన లోగో తో కూడిన పాల ప్యాకెట్లను మార్కెట్లోకి విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ఎస్బిఐ కెనరా బ్యాంకు మేనేజర్లు డైరీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-శాయంపేట

ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరిగాయని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ మారపల్లి క్రాంతి కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో వివోఏ, మహిళ సంఘాల సభ్యులకు బుధవారం అవగాహన సమావేశం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్కరికీ జీవిత బీమా ఉండాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే రెండు లక్షల బీమా వర్తిస్తుందని అన్నారు. పీఎం జీవన జ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్, సుకన్య సంవద్ధి యోజన, అనేక ఇన్సూరెన్స్ లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్ ఖాతా వివరాలు, ఓ టీ పీ వివరాలు అడిగితే చెప్పవద్దని తెలియజేశారు. యువత డబ్బుల కోసం ఫోన్ లో ఉన్న మనీ ఆప్స్ ద్వారా లోన్ తీసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని,పిల్లలపై తల్లి తండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపి వారి కదలికలను గమనించాలని తెలియజేశారు. ఆన్లైన్ మోసాల బారిన పడిన వారు వెంటనే సైబర్ క్రైమ్ ని ఆశ్రయించాలని, బ్యాంక్ వారికి వెంటనే సమాచారం అందించి బ్యాంకు ఖాతాలో డబ్బును కాపాడడానికి అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీధర్ రెడ్డి, సీసీ కేదార్, మహిళా అధ్యక్షురాలు, వీ వో లు, కౌన్సిలర్ విజయ్ పాల్గొన్నారు.

అధ్వానంగా ఎస్సీ కాలనీలు..

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ -ఆత్మకూరు



మండలంలోని పలు గ్రామాల్లో ఎస్సీ కాలనీల్లోని అంతర్గత రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిని బురద మయంగా అయ్యాయని, ఆయా గ్రామ కార్యదర్శులకు చెప్పినా పట్టించు కోవడంలేదని ధర్మా సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మైదం రవి మహారాజ్ అన్నారు. గుడేప్పాడ్ గ్రామంలో గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇండ్లు నిర్మించింది. కాని రోడ్డు నిర్మించడం మరిచింది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారులకు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల కాలనీలపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఇప్పటికైనా వివక్ష వీడి అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మకూరు గ్రామంలో జాతీయ రహదారి సమీపంలో ఉన్న కాలనీలకు రోడ్లు వేశారు. కాని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు మురుగు కాలువలు అధ్వానంగా తయారై కాలనీవాసులు విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. మండల ప్రత్యేక అధికారి ఎస్సీ కాలనీల పై శ్రద్ధ వహించాలని రవి డిమాండ్ చేశారు. లేదంటే దళితులు దళిత సంఘాలతో ధర్నాలు చేయడానికి అందరం సిద్ధంగా ఉన్నామన్నారు.

ఎల్కతుర్తి ఎంఈవోగా రాంకిషన్ రాజు బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలం నూతన మండల విద్యాధికారిగా ఎర్ర రాంకిషన్ రాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యాయులు కలిసి అభినందనలు తెలిపారు. హసన్ పర్తి నుండి బదిలి పై ఎల్కతుర్తి కి వచ్చారు. ఎల్కతుర్తి లో విధులు నిర్వహించిన ఈసరి రవీందర్ హసన్ పర్తికి వెళ్లారు. సి ఆర్ పి ఏ ఓలు, ఎంఈఓ కు అభినందనలు తెలిపారు.

నైపుణ్యం గల ఉద్యోగి కి ఉద్యోగ విరమణ తో విరామం కాదు

కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా



నైపుణ్యం గల ఉద్యోగి కి ఉద్యోగ విరమణ తో విరామం కాదుఅని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో బిల్డింగ్ డివిజన్ కు సంబందించిన ఇంజనీర్ భవాని ప్రసాద్, కాంపస్ కళాశాల కు సంబందించిన సీనియర్ కేర్ టేకర్ సయ్యద్ తాజుద్దీన్ ఉద్యోగ విరమణ సమావేశం లో ముఖ్య అతిదిగా విచేసి ప్రసంగించారు, రోజు రోజుకు ఉద్యోగుల సంఖ్య తగ్గుతుంది అని వాపోయారు, ఉద్యోగ విరమణ ఉద్యోగుల అంకిత భావం, క్రమశిక్షణ, పట్టుదల నేటి తరం ఉద్యోగులు నేర్చుకోవాలి అన్నారు, అనంతరం విశ్వవిద్యాలయ పక్షానా రిజిస్ట్రార్ ఆచార్య పి. మల్లారెడ్డి, ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్చాలతో సన్మానించారు, పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, అబివద్ది అధికారి ఆచార్య ఎన్.వాసుదేవ రెడ్డి, ఆచార్య డాక్టర్ వల్లాల పథ్వీరాజ్, టి.మనోహర్ తో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత..

నవతెలంగాణ - ఐనవోలు



మండలం కేంద్రంలోని ఎండి గౌస్ బాషా కుమారుడు అబ్దుల్ ఖదీర్ ఇటీవల బ్లడ్ క్యాన్సర్ తో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి గౌస్ పాషా పదవ తరగతి పూర్వ మిత్రులు రూ.పది వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. ఈకార్యక్రమంలో నలబెట్ట చిన్న రాజు, మజ్జిగ రాజు, మదూరి రఘు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ అదర్శ పాఠశాలలు నర్సరీలపై సమీక్ష

నవతెలంగాణ-ఆత్మకూరు



బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో ప్లాంటేషన్ కార్యక్రమం ,అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డి.రాజేందర్ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడైతే మొక్కలు లేని స్థలాలనుగుర్తించి మొక్కలు నాటుటకు అలాగే గతంలో మొక్కలు నాటిన స్థలాల్లో ఎక్కడైతే గ్యాప్స్ ఉన్నాయో వాటిలో ప్లాంటేషన్ చేయుటకు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను సంబంధిత వివో,హెడ్మాస్టర్ల సహకారంతో త్వరితగతినైన పూర్తి చేయుటకు తగు ఆదేశాలు సూచనలు జేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాను కుమార్, ఎంపీఓ , విమల మండల సహాయక ఇంజనీర్ యుగంధర్ ఏపీవో రాజిరెడ్డి, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ మోటార్ల దొంగల అరెస్ట్..

నవతెలంగాణ-ఎల్కతుర్తి..



గత రెండు నెలలుగా ఎస్సారెస్పీ కెనాల్ మీద రైతులు వేసుకున్న మోటార్లను, జల్సా లకు అలవాటు పడి, మోటారు లను ఎత్తుకెళ్లి మండల కేంద్రానికి చెందిన ఎండి కాసిం, మైస అనిల్ కు, సుమారు రూ.రెండు లక్షల డెబ్బై వేల విలువగల తొమ్మిది మోటార్లను అమ్మినట్లు సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై గోదరి రాజ్ కుమార్లు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు దండేపల్లి, సూరారం, వీరనారాయణపురం, గ్రామ రైతులు వ్యవసాయ పొలాల కోసం ఎస్సారెస్పీ కెనాల్కు ఏర్పాటు చేసుకున్న మోటార్లను రెండు నెలలుగా పోతిరెడ్డి అభినయ్, మాముసూరు నగేష్, కుమారాజు అలియాస్ జాత్రాజు, కింసారపు అరుణ్, లతోపాటు ఇద్దరు మైనర్ బాలురు దొంగతనం చేసి మండల కేంద్రంలో అమ్మినట్లు వారు తెలిపారు. వారి వద్ద నుండి కరెంటు మోటార్లను స్వాధీనం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్. సీఐ అబ్బయ్య, ఎస్సై రాజు, హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావు, రవికుమార్, అంజయ్య, సిబ్బంది నరసింహులు, కృష్ణమోహన్, సోమేశ నాయక్ , బక్కయ్య, వీరస్వామి, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్ భూపాలపల్లి
గురువారం ఆగస్టు 1, 2024 www.navatelangana.com

నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

సీడీపీవో రాధిక

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



నేటి నుంచి వారం రోజుల పాటు మహాదేవపూర్ సీడీపీవో ప్రాజెక్ట్ పరిధిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సీడీపీవో రాధిక తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాజెక్టు కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలపై అంగన్వాడి టీచర్ల సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రత్యేకతపై అవగాహన కల్పించాలని అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసు పత్రులలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలన్నారు.కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరాణి ఓషన్ అభియాన్ టీసీ స్వప్నతో పాటు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎఫ్ఆర్వోకు ఘన వీడ్కోలు

నవతెలంగాణ-గణపురం



బదిలీపై వెళ్తున్న ఎఫ్ఆర్ఓ నాగరాజు, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ ఎండీ ఖాజామోయినుద్దీన్, ఎఫ్ఎస్ఓ కే ప్రసాద్‌రావు, సీనియర్ అసిస్టెంట్ సీహెచ్ కష్ణమూర్తి, ఎఫ్‌బీఓ కే. విజయలకు వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని చెల్పూర్ రేంజ్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ నగర్ ఎఫ్ఆర్ఓ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఎఫ్ఆర్ఓ నాగరాజు మాట్లాడుతూ తాను పదవి విరమణ పొందే వరకు ఎక్కడ పని చేసినా చెల్పూర్ రేంజ్‌తో ప్రత్యేక అనుబంధం ఉంటుందన్నారు. ఇక్కడ పని చేయడం ఎంతో సంతోషంగా ఉండేదని, సహకరించిన అధికారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఫారెస్ట్ సిబ్బంది బదిలీపై వెళ్తున్న అధికారులను శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ పురుషోత్తం ఎఫ్ఎస్ఓ ఎండీ ఇంతియాజ్‌హుస్సేన్, కె ప్రవీణ్‌కుమార్, ఎస్ రాజు, టీఏ పూర్ణచందర్ సిబ్బంది, సామిల్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

చెన్నూరి లక్ష్మణ్‌కు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖలో గ్యాంగ్‌మెన్‌గా విధులు నిర్వహించి బుధవారం పదవి విరమణ పొందిన చెన్నూరి లక్ష్మణ్‌ను



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కటకం అశోక్, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోట సమ్మయ్య, మాజీ ఉప సర్పంచ్ మోతె సాంబయ్య మాట్లాడారు. పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పదన్నారు. ఇప్పటి నుంచి కుటుంబ సభ్యులతో శేషా జీవితంగా ఆనందంగా గడపాలన్నారు. గ్యాంగ్‌మెన్ చెన్నూరి లక్ష్మణ్ పదవీరమణ సందర్భంగా పంచాయతీరాజ్ డీఈ శేషగిరిరావు, డీఈ సాయిలు, ఏఏ రవీందర్‌రెడ్డి, రిటైర్డ్ ఏఈ అశోక్ సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణిబాయి మాజీ సింగిల్ విండో చైర్మన్ వామన్‌రావు తదితరులు చెన్నూరు లక్ష్మణ్-మదినమ్మ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని బుధవారం మావోయిస్ట్ వారోత్సవాల సందర్భంగా పలిమెల మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం వెలుపల పలిమెల ఎస్ఐ తమాషారెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ముమ్మర వాహన తనిఖీల అనంతరం తమాషారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులు ఎవరు కనిపించినా మాకు సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. తనిఖీల్లో సివిల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాముత్తారం మండలంలో ఇటీవల పాలడుగు చంద్రయ్య అనారోగ్యం మృతి చెందాడు. బుధవారం ఆయన దశ దినకర్మలో కాంగ్రెస్



పార్టీ మండల నాయకులు పాల్గొని 50కిలోల బియ్యం అందజేశారు. పులిసే రాజ సమయ్య 25కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తోలం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఆత్కూరి పోషయ, గ్రామ శాఖ అధ్యక్షుడు మారబోయిన లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రేగ విజయ్, మారబోయిన కష్ణ, రంగు రమేష్, బోడిగ రమేష్, అరకాల మల్లేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

'రామగుండం రామ్మూర్తి'కి ఘన సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరం ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా 38 ఏండ్లు పని చేసి బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహదేవపూర్ ఉపాధ్యాయ బందం రామ్మూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అరకొర వసతులతో విద్యార్థులు ఇబ్బందులు

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అరకొర వసతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌పై బుధవారం రెండో రోజు జంగేడు, కాశీంపల్లి, గొర్లవేడు, పెద్దాపూర్, కొంపెల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మాట్లాడారు. జంగేడు పాఠశాలలో లక్షల రూపాయలతో నిర్మించిన భోజనశాలను నిరుపయోగంగా ఉన్నాయని మలమూత్ర, విసర్జన బహిరంగంగా ప్రదేశాలకు వెళుతున్నారని, వంట గదిలేక ఆరుబయట వంట చేస్తున్నారని, క్రీడ సామాగ్రి లేదని ఆరోపించారు. గొర్లవేడు పాఠశాలలో భోజనశాల గది లేక మట్టిలోనే విద్యార్థులు కూర్చొని భోజనం చేస్తున్నారని, కూలిపోయిన ప్రహరీ గోడ మరమ్మత్తులు చేయాలని కోరారు. చెల్పూరు ప్రభుత్వ పాఠశాలలో వర్షం కురిస్తే మైదానం నీళ్లతో నిండిపోయే పరిస్థితి ఉందని తక్షణమే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సమరశీల పోరాటం చేస్తామని హెచ్చరించారు.

రైతు పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి

బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రైతుల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి అని, రైతు రుణమాఫీతో రైతుల ఇండ్లలో పండుగ వాతావరణం నెలకొందని బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి భా స్కర వెంకటరమణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి రైతు రాజును చేయాలనే ఉద్దేశంతో ఒకేసారి 31వేల కోట్ల బ్యాంకులకు చెల్లించి రైతు రుణాలను మాఫీ చేసిన ఘనత దక్కించుకున్నారని కొనియాడారు. వరంగల్ సభలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి నిరూపించిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో చైర్మన్, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగ విరమణ సహజం

ముఖ్య ప్రణాళిక అధికారి శామ్యూల్

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రభుత్వ ఉద్యోగంలో పదవి విరమణ సహజమని, గణాంక అధికారి పూలరత్న మాల అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వహించారని ముఖ్య ప్రణాళిక అధికారి శామ్యూల్ అన్నారు. సీపీవోకార్యాలయంలో గణాంక అధికారిగా (స్టాటిస్టికల్ అధికారి) విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన పూల రత్న మాలకు బుధవారం సిపిఓ కార్యాలయంలో ఆత్మీయ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఓ శామ్యూల్ మాట్లాడుతూ పూల రత్నమాల 35ఏండ్లు ప్రణాళిక శాఖకు అమూల్యమైన సేవలు అందించారని,విధుల పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి అని అన్నారు. అంకితభావం, ప్రభుత్వం అప్పగించిన లక్ష్యాలను సాదించటలో ఆమె విశేష కషి చేశారని కొనియాడారు. పూల రత్నమాల మాట్లాడుతూ తన విధుల నిర్వహణలో అధికారులు, సిబ్బంది సహాయ, సహకారాలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సంజీవ రావు, డిపిఆర్వో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఎస్సి అభివద్ధి అధికారి సునీత, సిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిలిచిపోయిన ఎంసీహెచ్ కిట్లు..!

గతేడాది అక్టోబర్ నుంచి నిలిచిన సరఫరా

2022 ఆగస్టు నుంచి అందని ప్రోత్సాహకం

న్యూట్రిషన్ కిట్లది అదే దారి

గర్భిణులు, బాలింతలకు తప్పని ఎదురుచూపులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించేందుకు చేపట్టిన ఎంసీహెచ్ కిట్ పంపిణీ నిలిచి పోయింది. దీంతో పాటు గర్భిణులు, బాలింతలకు ప్రోత్సాహకాలు కూడా బంద్ అయ్యాయి. గర్భిణులకు అందజేసే న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కూడా ఆగింది. దీంతో గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటి గురించి వైద్యులు, అధికారులను అడిగితే సమాధానం దాటవేస్తున్నారు. ప్రభుత్వం ఎప్పుడు కిట్లను సరఫరా చేస్తుందో, ప్రోత్సాహక నిధులు ఎప్పుడు విడుదల చేస్తుందోనని గర్భిణులు, బాలింతలు ఎదురుచూస్తున్నారు.

కిట్‌లో 20రకాల వస్తువులు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్ పథకాన్ని అమలు చేసింది. కిట్‌లో 20రకాల వస్తువులను తల్లికి బిడ్డకు అవసరమైన వాటిని ఉంచి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యే సమయంలోనే అందజేసింది. ప్రభుత్వ వాహనంలో వారిని ఇళ్ల వద్దకు చేరవేసే వారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన వెంటనే కేసీఆర్ కిట్ పేరును ఎంసీహెచ్ కిట్టుగా మార్చింది. పేరు మార్చిన తర్వాత అప్పటికే ఉన్న కేసీఆర్ కిట్లపై ఎంసీహెచ్ కిట్లుగా రాసి స్టిక్కర్లను అతికించి బాలింతలకు అంజేశారు. కిట్లు సరఫరా కాకపోవడంతో గతేడాది అక్టోబర్ నుంచి పంపిణీ పూర్తిగా నిలిచిపోయింది. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు దాదాపు 1200 మంది బాలింతలకు ఎంసీహెచ్ కిట్లు అందజేయాల్సి ఉంది. ఆస్పత్రుల్లో కిట్ల గురించి అడిగే బాలింతలకు సమాధానం చెప్పలేక వైద్యులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

రెండేళ్లుగా నిలిచిన ప్రోత్సాహకం..

గర్భం దాల్చిన మహిళ మూడు నెలల నుంచి ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేరు నమోదు చేసుకుని నెల నెలా పరీక్షలు నిర్వహించుకోవడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించిన వారికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అమలు చేసింది. ఆడపిల్ల పుడితే రూ.13 వేల, మగబిడ్డ పుడితే రూ.12 వేలు తల్లుల ఖాతాల్లో జమ చేసింది. ఈ మొత్తాన్ని గర్భిణి ప్రభుత్వ ఆస్పత్రుల్లో రెండు చెకప్ లు పూర్తయిన తర్వాత రూ.2 వేలు, ప్రసవించిన తర్వాత రూ.3 వేలు, బిడ్డకు వ్యాక్సినేషన్ తర్వాత రూ.2 వేలు, అన్ని వ్యాక్సినేషన్లు పూర్తయిన తర్వాత మిగతా డబ్బులను తల్లుల ఖాతాల్లో వేసేవారు. ప్రస్తుతం ఈ ప్రోత్సాహకం కూడా పూర్తిగా నిలిసిపోయింది.2022 ఆగస్టు నుంచి ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా రూ. 14 లక్షల ప్రోత్సాహక బకాయిలు తల్లుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది.ఈ డబ్బుల కోసం 1200 మంది తల్లులు ఎదురుచుస్తున్నారు.

అందని పౌష్టికాహారం...

గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా రక్తహీనత నుంచి రక్షించి మాతా శిశు మరణాలను తగ్గించేలా గత ప్రభుత్వం గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసింది. న్యూట్రిషన్ కిట్లో నెయ్యి, హార్లిక్స్, ఖర్జూరాలు, పల్లీ పట్టీ, తదితర వస్తువులను బుట్టలో పెట్టి అందజేసేవారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆస్పత్రులు, జీజీహెచ్ పేర్లు నమోదు చేసుకున్న గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసేవారు. ప్రస్తుతం ఆ కిట్ల పంపిణీ కూడా నిలిచిపోయి ఏడాది అవుతోంది.

ప్రభుత్వం నుంచి సరఫరా లేదు : వైద్యాధికారి

రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎంసీహెచ్ కిట్లు, న్యూట్రి షన్ కిట్లు సరఫరా కావాల్సి ఉంది. అవి వచ్చిన వెంటనే అందజేస్తాం. ప్రోత్సాహకాల నిధులు కూడా ప్రభు త్వం నుంచి విడుదల కాలేదు. విడుదల య్యాక వెంటనే ఖాతాల్లో డబ్బులు జమ చేస్తాం.

టేకుమట్లలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

నవతెలంగాణ టేకుమట్ల

మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల, జడ్పీహెచ్ఎస్ పాఠశాల, వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, టేకుమట్ల రాఘవరెడ్డిపేట వాగుపై పునర్నిర్మాణంలో చేస్తున్న బ్రిడ్జి పనులను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో పారిశుధ్యం, ఉపాధ్యాయుల పనితీరుపై సంతప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్‌లో పరికరాలు, తాగునీటి సౌకర్యం, పాఠశాల వెనుకాల ప్రహరీ గోడ, పెన్షన్ ఏర్పాటు చేయాలని పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కోరగా సాంక్షన్ ఇస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. వన మహోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా జరిగిన అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్మించిన డైనింగ్ హాలు పిల్లలకు అందుబాటులోకి లేక నిరుపయోగంగా ఉండడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్



వినియోగంలోకి తీసుకురావాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పదో తరగతి విద్యార్థుల క్లాస్‌రూంకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అదనపు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆస్పత్రి పలు రికార్డులను, ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను, వ్యాక్సినేషన్ గది, క్యాజువాలిటీ లేబర్ రూములను పరిశీలించారు. ల్యాబ్‌లో రక్తం నమూనాలు పరీక్షించే మిషన్ పని చేయకపోవడంతో మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆశాజ్యోతిని సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు, అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు, ఆసుపత్రికి వచ్చే పట్ల మర్యాదగా ఉంటూ నాణ్యమైన వైద్యాన్ని అందించాలన్నారు. అనంతరం టేకుమట్ల రాఘవరెడ్డిపేట చలివాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పునర్నిర్మాణ పనులను పరిశీలించి పనులు తొందరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించి, సమస్యలతో కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల మర్యాద పూర్వకంగా మాట్లాడుతూ ఇబ్బందులు కలగ కుండా చూడాలన్నారు. అనంతరం మండలంలోని పలు అధికారులతో సమావేశం నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ, వన మహోత్సవం, మహిళా శక్తి కార్యక్రమంలపై అధికా రులతో సమీక్ష నిర్వహించరు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ నరేష్, మండల ప్రత్యేక అధికారి శైలజ, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, ఎంపీవ సురేష్, ఏపీవో మాధవి, వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశాజ్యోతి, జడ్.పి.హెచ్.ఎస్ కస్తూర్బాగాంధీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా సింగరేణి మట్టి అక్రమ రవాణా

ఓసి-3 మట్టిని అమ్ముకుంటున్న కాంట్రాక్టర్

టిప్పర్ లోడ్‌కు రూ.3వేలు, ట్రాక్టర్‌కు రూ. వేయి

భూములు కోల్పోయిన రైతుల ఆందోళన

నవతెలంగాణ-గణపురం

సింగరేణి ఓసి-3 మట్టిని టిప్పర్ లోడ్‌కు రూ.3వేలు ట్రాక్టర్ లోడ్‌కు రూ.1000 చొప్పున అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలం నగరంపల్లి కొండపల్లి మధ్యలో సింగరేణి ఓసి-3 మట్టి గుట్టలు గుట్టలుగా పేరుకుపోయింది. ఆ మట్టిని బయటికి విక్రయించే వీలు లేదు, కానీ ఓ కాంట్రాక్టర్ ఆ మట్టిలో కొంత మరమ్మత్తు చేసేందుకు వాడు



తుండగా, ఓ జేసీబీ సాయంతో సింగరేణి మట్టిని అమ్ముకుంటున్నట్టు ఆరోపణలు బహిరంగంగా వినబడుతున్నాయి. సీతారాంపురం, అప్పయ్యపల్లి, నగరంపల్లి, కొండాపురం, గుర్రంపేట తదితర గ్రామాలకు భారీగా మట్టిని అమ్ముతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సింగరేణి మట్టికి భలే గిరాకీ ఉండడంతో ప్రజలు ఎంత రేటైనా పర్వాలేదు అనే విధంగా మట్టిని కొనుగోలు చేస్తున్నారు. సింగరేణి లోపల నుంచి వచ్చే మట్టి మొరం కంటే దఢంగా ఉంటుండడంతో ఈ మట్టిపై ప్రజలు మక్కువ చూపిస్తున్నారు. ఇది ఆసరా చేసుకున్న కాంట్రాక్టర్ ఇష్ట మొచ్చినట్టుగా మట్టిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. భూముల కోల్పోయిన భూ నిర్వాసితులకు కాకుండా వేరే వాళ్లకు మట్టిని అమ్ముకుంటున్నట్లు భూ నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి మట్టి దందాను నిలిని వేయించి సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

భూమి కోల్పోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఎకరాకి కోటి రూపాయలు, ప్రభుత్వ ఉద్యోగం ఇస్తేనే భూమి ఇస్తాం

కలెక్టర్‌కు రైతుల వినతి పత్రం

నవతెలంగాణ చిట్యాల

మండలంలోని నవాబుపేట గ్రామం మీదుగా గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూమి కోల్పోతున్న రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, భూబాధిత రైతులు బుధవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా రైతులు కసిరెడ్డి రత్నాకర్‌రెడ్డి, బిల్లా సత్యనారాయణరెడ్డి, చెక్క నరసయ్య మాట్లాడారు. వ్యవసాయానికి ఆమోగ్యమైన పంట భూమిపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని, తమ భూమి గ్రీన్ ఫీల్డ్ హైవేలో పోవడం వల్ల తాము వ్యవసాయానికి దూరమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమి కోల్పోవడం వల్ల ఉపాధి కరువైతే తమ పిల్లల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం తమకు ఏం ఉపాధి కల్పిస్తుందో స్పష్టంగా చెప్పాలని, లేనిపక్షంలో ఎకరాకి కోటి రూపాయలు, భూమి కోల్పోయిన వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్టు తెలిఆపరు. కార్యక్రమంలో భూ భాదిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

చెరువులపై జాలి కట్టేందుకు అనుమతి ఇవ్వాలి

ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరిక సదయ్య

నవతెలంగాణ భూపాలపల్లి టౌన్

చెరువులపై జాలి కట్టేందుకు అనుమతి ఇవ్వాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరిక సదయ్య అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ ముదిరాజ్‌ల జీవన ఆధారమైన చెరువులలో చేప పిల్లలు పెంచుకుంటూ సుమారు 70000 కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నామని, చెరువుల పైన జాలులు



కట్టుకుంటే చెరువుల నుండి ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ చేప పిల్లలు, మత్స్యకారుల సంఘం కలిసి వేల రూపాయల చేప పిల్లలు పెంచుకుంటున్నామని, వర్షాలు కురిసినప్పుడు చెరువుల నుండి చేప పిల్లలు బయటికి పోవడం వల్ల జీవనోపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా చీఫ్ ప్రమోటర్ చిలుకల పాణి, మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి, జిల్లా ఉపాధ్యక్షులు చడ కిష్టస్వామి, సాదా మల్లయ్య, జిల్లా మహిళా మహిళా అధ్యక్షురాలు బడే పుష్పలత, మండల అధ్యక్షులు బోయిన సాంబయ్య, బంటు రమేష్, దాసరి రాజయ్య, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్లు బండి భద్రయ్య, పరిషవేణి సాంబయ్య,బోయిని తిరుపతి, గడ్డం దుర్గయ్య, నాయకులు దానబోయిన రాములు,దార్ల ఆనంద్, బొల్ల రామకష్ణ, జిల్లాలోని మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

ఎస్సై రేక అశోక్

నవతెలంగాణ-గణపురం

ప్రజల సమస్యలను ఫిర్యాదు చేయడానికి ఎలాంటి భయం లేకుండా నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేయాలని గణపురం ఎస్ఐ రేక



అశోక్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని టీఎస్ మోడల్ పాఠశాలలో విద్యార్థులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనుమానితులు సంచరించినా, ఏదైనా సంఘటన జరిగినా, ముఖ్యంగా రాత్రి సమయంలో కూడా ఎవరైనా సంచరిస్తున్నట్లు అనిపించినా వెంటనే ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రస్తుతం జరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేసి పోలీస్ స్టేషన్ 8712658122, 8712758143కి ఫోన్ చేయాలని సూచించారు.

అవార్డు అందుకున్న సాయికుమార్‌చార్యులు

నవతెలంగాణ-గణపురం

మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన గోవర్ధన సాయి కుమార్‌చార్యులు హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాజ గానసభ ఆడిటోరియంలో



మంగళవారం మహానంది పురస్కారాలు, జాతీయ అవార్డులు అందుకున్నారు. విశ్వవిఖ్యాత ఆర్ట్స్ కల్చర్, గోసంరక్షణ సమితి ఆధ్వర్యంలో మహానంది పురస్కారాలు, జాతీయ అవార్డు, ఆచార్యులు, మహానంది అవార్డుని అంద జేశారు. పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పలు కార్యక్రమాలు చేసి నందుకు ఈ అవార్డు అందించినట్లు వారు తెలిపారు. ఈ అవార్డును విశ్వవిఖ్యాత ఆర్ట్స్ కల్చరల్ అధినేత చైర్మన్ ఎస్.వి.ఆర్ వెంకటేష్ దైవజ్ఞ శర్మ, పలు పండితులు కవులు కళాకారుల చేతుల మీదుగా సాయి కుమార్ చార్యులకు అందజేశారు. సాయికుమార్ చార్యులను పలువురు అభినందించారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

మండల ప్రత్యేక అధికారి అవినాష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం



అందించాలని మండల ప్రత్యేక అధికారి అవినాష్ మధ్యాహ్న భోజనం కార్మికులను ఆదేశించారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్పెషల్ అధికారి బుధవారం మండలంలోని మల్లారం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయ పాలనపై ఆరా తీశారు. పాఠశాలల్లో ఉన్న సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకపోతామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాడిచెర్లలో మానవ హక్కుల దినోత్సవం

నవ తెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం (సివిల్ రైట్స్ డే) మానవ హక్కుల దినోత్సవం నిర్వహించినట్లుగా మండల తహశీల్దార్ రవికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా అంటరాని తనాన్ని రూపుమాపడమే ధ్యే యంగా ప్రజలందరూ ముందుకెళ్లాలని అధికారులు పిలుపునిచ్చారు. కుల,మత,వర్గ భేదం లేకుండా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్యాం సుందర్ పాల్గొన్నారు.

ప్రమాదకర ట్రాన్స్‌పార్మర్ తొలగించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడచెర్లలోని 12వ వార్డులో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ పార మ్మర్‌ను తొలగించాలని బుధవారం స్థానిక ప్రజలు ఆందోళన చేప ట్టారు. ట్రాన్స్ పార్మర్ షాట్ సర్క్యూట్ ద్వారా షాక్ వస్తుందని, ట్రాన్స్ పార్మర్ ఇక్కడి నుంచి తొలగించి సురక్షితమైన ప్రాంతానికి తరలించాలని గతంలో పాలకులకు, అధికారులకు పలుమార్లు విన్న వించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రాణనష్టం జరిగితే కానీ పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన ఉన్నతాధికారులు స్పందించి ట్రాన్స్ పార్మర్ షిఫ్ట్ చేయాలని కోరారు. లేదంటే సబ్ స్టేషన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

దోమల మందు స్ప్రే చేయించాలి

నవతెలంగాణ-చిట్యాల

గత పది రోజులుగా కురిసిన వర్షాల కారణంగా చిట్యాల గ్రామపంచాయతీ పరిధిలో విపరీతమైన దోమలు ప్రబలు తున్నాయని ప్రజలు ఆరోపి స్తున్నారు. గ్రామ పంచా యతీ అధికారులు స్పందించి వెంటనే గ్రామంలోని రోడ్లకు ఇరు వైపులా చెట్ల పైన దోమల మందు స్ప్రే చేయించాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. దోమల అధికం కావడంతో విష జ్వరాలు ప్రబలుతున్నాయని, దీంతో ఆసుపత్రి పాలో అవుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో దోమల మందు పిచికారి చేయించాలని వేడుకుంటున్నారు.

బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్

నవతెలంగాణ-గణపురం



గణపురం తహసిల్దార్‌గా బుధవారం సత్యనారాయణ స్వామి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన మురళీధర్‌రావు కలెక్టరేట్ కు బదిలీ కాగా రేగొండ తహసీల్దార్‌గా పని చేస్తున్న సత్య నారాయణ స్వామి గణపురం తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. తహసీల్దారును సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం ఆగస్టు 01, 2024 www.navatelangana.com

బస్సు సౌకర్యం కల్పించడంలో డిపో అధికారుల నిర్లక్ష్యం

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల ధర్నా

నవతెలంగాణ-జనగామ



విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించడంలో ఆర్టీసీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగే సందీప్ మండిపడ్డారు. ఆయా గ్రామాల నుంచి జిల్లా కేంద్రానికి చదువుకోవడానికి వచ్చే విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం జనగామ ఆర్టీసీ డిపో ఎదుట విద్యా విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన, ధర్నా నిర్వహించారు. డిపో ఎదుట విద్యార్థులు బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో బస్సులు డిపో లోనికి వెలుపలికి రాకుండా అంతరాయం కలిగింది. దీంతో అక్కడికి వచ్చిన పోలీసులకు విద్యార్థులకు తీవ్రవాదం తోపులాట చోటు చేసుకుంది. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ విద్యాసంస్థలు ప్రారంభమై రెండున్నర నెలలు గడుస్తున్నా కనీసం విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడం దారుణం అన్నారు. విద్యార్థులు బస్ సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్న వారి గోలను డిపో అధికారులకు విన్నవించుకున్న . పట్టించుకోవడం లేదన్నారు. గత సంవత్సరంలో విద్యార్థుల కోసం కేటాయించిన బస్సులను ఈ సంవత్సరం అలాగే యధావిధిగా నడిపించాలని డిపో అధికారులను డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత బస్సు వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది విద్యార్థులు బసౌకర్యం లేకపోవడం వల్ల ప్రైవేట్ వాహనాలలో ప్రయాణాలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు సకాలంలో బస్సులు రాకపోవడం వల్ల విద్యార్థులు చదువులకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. దూర ప్రాంతాల్లోని తండాల నుండి వచ్చే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెండు రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించకపోతే విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి మామిడాల రమేష్, దుంపల విగ్నేష్,జిల్లా కమిటీ సభ్యులు మోహన్, ఆర్య, రాజేష్, శ్రీనాథ్,రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల సర్వే

నవతెలంగాణ-జఫర్ గడ్



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల సర్వే చేయడం జరిగింది. అనంతరం అర్జున్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులకు పుస్తకాలు అందించాలని,బట్టలు అందచాలని వారు ప్రభుత్వాన్ని కోరారు... పెండింగ్లో ఉన్న 8 వేల కోట్లు రూపాయల స్కాలర్ షిప్ రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని మరియు జిల్లా కార్యదర్శి,అధ్యక్షుల మీద అక్రమంగా వేసిన కేసులను ఎత్తివేయాలి వారు అన్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్య సంవత్సరం ప్రారంభమై చాలా నెలలు గడిచిన విద్యార్థులకు సరైన సమయంలో బస్సు స్వాకర్యలు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు వెల్లడించారు . ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నల్ల తీగల శ్రీకాంత్ పాల్గొన్నారు.


రైతుల రుణమాఫీ పై స్పందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ బ్రాంచ్ యూనియన్ బ్యాంక్ (కార్పొరేషన్) లో దాదాపు 371 మంది రైతులకు మొదటి విడత , రెండవ విడుత రూపాయలు (సుమారు 3.5 కోట్లు) వరకు రైతు రుణమాఫీ కాకపోగా బుధవారం రైతులు స్థానిక ఎంఎల్ఏ కడియం శ్రీహరీ కి సమాచారం అందించారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తో మాట్లాడి యూనియన్ బ్యాంక్ ఏజీఎం శ్రీరామ్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ ను బ్యాంక్ కి పంపించి సంబధిత డాటా ను సేకరించి.. రైతులకు త్వరలో రుణమాఫీ అయేలా చూస్తామని తెలిపారు. వారితో పాటుగా బ్యాంక్ మేనేజర్ పూర్ణ చందర్ , లింగాలఘనపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లంపల్లి నాగేందర్ , మాజీ ఎంపీపీ బోయిని రాజు మాజీ ఎంపీటీసీ తీగల సిద్దు , లింగాల ఘనపురం మండలానికి సంబంధించిన రైతులు నాగరాజు , రామ చందర్ , నడిగోటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని పరిశీలించిన నాబార్డ్ ఏజీఎం

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండల కేంద్రంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని నాబార్డ్ ఏజీఎం ఎల్ చంద్రశేఖర్ బుధవారం విజిట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మీ సంఘం ఇప్పటివరకు ఒక కోటి బిజినెస్సు బిజినెస్ దాటిందని చెప్పడం చెప్పడం మీకు అభినందనలు తెలియజేస్తున్నాను రాబోయే రోజులలో మీరు పర్మినెంట్ ప్రాజెక్టులు చేయాలని అదేవిధంగా ప్రస్తుతం డ్రోన్ అవసరం ఉందని మీరు డ్రోన్ కోసం పెట్టుకున్న అప్లికేషన్ రెండు మూడు రోజుల్లో అమలవుతుందని రైతులు పండించే పంటలను ప్రాసెసింగ్ చేసి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా మీ సంఘం ముందుకు పోవాలని రాబోయే రోజులలో ఈ సంఘం అభివృద్ధి చెందాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన స్పందన సర్వీసెస్ సెక్రటరీ చొప్పరి సోమయ్య , అదేవిధంగా డైరెక్టర్స్ సతీష్ , లింగయ్య ,రమేష్ , నాగరాజు, సీఈవో రజిత , పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం:

స్థానిక సంస్థల ఎన్నికల కు ప్రతి కార్యకర్తల సిద్ధం కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల దుగుల రమేష్ పిలుపు ఇచ్చారు. బుధవారం మండలం లోని నెల్లుట్ల సమీపంలో వడ్డెర కాలనీ జిల్లా కార్యాలయంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు ప్రజ్ఞాపూర్ ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ విచ్చేశారు. వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో బిజెపి తప్పకుండా ఎక్కువ సర్పంచ్ స్థానాలు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొండబోయిన సంపత్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పసుల అశోక్, బీసీ మోర్చా రాష్ట్ర సభ్యులు చౌదర్పల్లి సతీష్ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ దూసర విజయ్, సందీప్, మధు, మాజీ సర్పంచ్ ఆంజనేయులుగౌడ్, ఆనంద్, నాగరాజు, కృష్ణమూర్తి సంపత్, శేఖర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని మంచుప్పుల గ్రామానికి చెందిన పెయింటర్ బాణాల ప్రశాంత్ మృతి చెందడంతో శ్రీ సోమేశ్వర పెయింటర్ యూనియన్ మండల అధ్యక్షుడు గాదపాక భాస్కర్ బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రశాంత్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పెయింటర్ ప్రశాంత్ మృతి చెందడం పెయింటర్ల యూనియన్ కు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి గాదెపాక సోమన్న, మండల గౌరవ అధ్యక్షులు గాయల రవి, మాజీ మండల అధ్యక్షులు ఎడవెల్లి అజయ్, ఇరుగు అశోక్, దండంపెల్లి ఆంజనేయులు, పాలడుగు ప్రవీణ్ , గాదెపాక మల్లేష్, యాటల ప్రవీణ్, పడమటి మహేష్ ,పాలడుగు ప్రశాంత్, పస్నీర్ రాజు, వంగల అశోక్, పసులాది నరేష్, గాయల సాయి, అనపర్తి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు..

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాలతో బుధవారం జిల్లాలో అధికారులు ఎరువులు, విత్తనాల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ చేశారు. రైతాంగానికి అండగా నిలుస్తూ, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల సరఫరాలో ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి బుధవారం ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల దుకాణాలలో తనిఖీలను నిర్వహిస్తున్నారు ఈ క్రమం లో ఈరోజు పట్టణంలోని సుదర్శన్ ఫెర్టిలైజర్స్, దేవరుప్పల మండలంలోని గోల్కొండ రామాంజనేయ ఫెర్టిలైజర్స్, తరిగొప్పుల మండల కేంద్రంలోని శ్రీరామ ఫెర్టిలైజర్స్, రఘునాథపల్లి మండలంలోని శ్రీరాజరాజేశ్వర ఫెర్టిలైజర్స్ లో మండలాల వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి, గ్రౌండ్ స్టాక్, ఈ - పాస్ సేల్స్ లను పర్యవేక్షించారు. అదే విధంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్ రఘునాథపల్లిలోని సిరి ఫెర్టిలైజర్స్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించి, సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేసి, స్టాక్ నిల్వలను పరిశీలించి, ఆరుగాలం కష్టించి పంట పండించే రైతుకు వెన్ను దన్నుగా నిలవడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలి..





యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి కలెక్టర్ మాదకద్రవ్యాల నియంత్రణ సమన్వయ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఈ సమావేశం తప్పనిసరిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో ప్రతి శుక్రవారం విద్యార్థుల బ్యాగులను, వసతి గృహాల్లోని విద్యార్థుల ట్రంకు పెట్టెలను వార్డెన్లు తనిఖీ చేయాలని, అలాగే పాఠశాలలు, కళాశాలల వద్ద టోల్ ఫ్రీ నెంబర్ బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే మాదకద్రవ్యాలను ఎవరైనా వినియోగించినట్లైతే, వారి సమాచారాన్ని అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని, అదే విధంగా వారికి తగిన పారితోషికం అందిస్తామని తెలిపారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ లలో పనిచేసే సిబ్బంది, అలాగే ఆ పరిసరాల్లో ఉండే షాపు యజమానులు, వర్కర్లతో సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని సూచించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రధాన కూడళ్లలో టోల్ ఫ్రీ నెంబర్ తో పాటు మాదకద్రవ్య రహిత ఏరియా స్టికర్ లను ఏర్పాటు చేయాలన్నారు. కోప్టాయాక్ట్ కింద 200 మీటర్ల వరకు ఎటువంటి గుట్కా, పాన్ షాపులు ఉండకూడదని, నిషేధిత పొగాకు ఉత్పత్తుల క్రయవిక్రయాలు చేయకూడదన్నారు. బార్లు, రెస్టారెంట్ ల సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి, విస్తతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, మాదకద్రవ్య రహిత టోల్ ఫ్రీ నెంబర్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఆశాలతో ఆగస్టు 10న యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ ను నిర్వహించాలని, డ్రగ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉండాలని సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. మైనర్ లు ఎవరైనా ఈ మాదకద్రవ్యాలను వినియోగిస్తే, అలాంటి వారిపై చట్టపరమైన కేసు నమోదు చేసి, ఏడేళ్ళ కఠిన కారాగార శిక్ష విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా ఎంపిడిఓ, ఎంపీఓ, తహసిల్దార్, పీహెచ్సీ వైద్యులు, సీఐ/ఎస్ఐ, ఎక్సైజ్ సీఐ/ఎస్ఐ, హాస్టల్ వార్డెన్, మండల నోడల్ అధికారి, పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ లతో మండల స్థాయి నార్కోటిక్ కమిటీని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నెల 10వ తేదిన యాంటీ డ్రగ్ ర్యాలీ నిర్వహించి, సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీఈఓ రాము, డీఏఓ వినోద్ కుమార్, డీఎంహెచ్ఓ హరీష్ రాజ్, ఎక్సైజ్ సీఐ ప్రభావతి, డీఐఈఓ శ్రీనివాస్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, సీటీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల విశిష్టతపై విస్తృతంగా అవగాహన

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో 2024 సంవత్సరానికి సంబంధించిన తల్లిపాల వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ఒక గంటలోపు ముర్రుపాలు తాగించాలని, దీంతో చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఈ తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించి, విజయవంతం చేయాలని తెలిపారు. తల్లిపాల వారోత్సవాలు 2024పై అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే కార్యక్రమాల ప్రణాళిక సిద్ధం చేసినట్లు వివరించారు 31-07-2024న తల్లిపాల వారోత్సవాల థీమ్ పై అంగన్వాడీ టీచర్లకు, ఆశాలకుఅవగాహన కార్యక్రమం, ఆగస్టు 1న విలేజ్ హెల్త్ సానిటేషన్ న్యూట్రిషన్ డే కార్యకలాపాలను నిర్వహించడం, 2న హాస్పిటల్ సందర్శనలు, పుట్టిన తర్వాత మొదటి గంటలోపు తల్లిపాలను ఇవ్వడం, తల్లిపాల ప్రాముఖ్యత గురించి కౌన్సెలింగ్, అవగాహన పెంచడం, 3న అన్నప్రాసనపై కార్యక్రమాలను నిర్వహించడం. 5న 6 నెలల లోపు పిల్లలు, 6-24 నెలల వయస్సు పిల్లలు, గృహ సందర్శనలను నిర్వహించడం, 6న చేతులు, వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం, 7న స్వయం సహాయక బందాలతో సెర్ప్, మెప్మా సభ్యుల సహాయంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని బాలింతలకు అవగాహన కల్పించడం తదితర కార్యక్రమాలను వారోత్సవాలుగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారిణి జయంతి, డీఎంహెచ్ఓ హరీష్ రాజ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మిద్దపాక సుధాకర్ పోరాట పటిమ స్ఫూర్తిదాయకం..

సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



సీపీఎం పట్టణ నాయకుడు మిద్దపాక సుధాకర్ పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) జనగామ పట్టణ నాయకుడు సుధాకర్ ప్రథమ వర్ధంతి సభ బుధవారం ధర్మకంచ అంబేద్కర్ కమిటీ హాల్లో జరిగింది. ఈసందర్భంగా సుధాకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభకు సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడారు. సీపీఎం జనగామ పట్టణ నాయకులు ధర్మకంచ నివాసి కామ్రేడ్ మిద్దెపాక సుధాకర్ సేవలు, పోరాటపాటిమ ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. సుధాకర్ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడవరకు కమ్యూనిస్టుగా జీవించాడని తెలిపారు. కడు పేదరికంలో ఉండి ఎన్ని కష్టాలు ఎదురైనా ఎంతోమంది ఎన్నో ప్రలాభాలకు గురిచేసిన మొక్కవోని ధైర్యంతో పార్టీలో పని చేశాడన్నారు. అలాగే ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షునిగా కళా రంగంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శిగా దళితుల సమస్యల మీద పనిచేశాడని తెలిపారు. తనదైన శైలిలో పార్టీ పద్ధతులకు అనుగుణంగా ప్రజలకు సేవలు అందించాడన్నారు. సీపీఐ(ఎం) పార్టీ నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించాడన్నారు. నీతి నిజాయితీగా, నిబద్ధత అంకితభావంతో పార్టీ ఇచ్చిన పిలుపులను తూచా తప్పకుండా అమలు చేసేవాడని వారు కొనియాడారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, విద్య, వైద్యం కోసం అనేక సందర్భాలలో పోరాటాలు నిర్వహించడంలో అగ్రభాగాన నిలబడ్డాడన్నారు. ఆయన ఆశయ సాధన కోసం సీపీఐ(ఎం) పార్టీ పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పొత్కనూరి ఉపేందర్, నాయకులు బోట్ల శేఖర్, పూజారి ఎల్లయ్య, సురేష్, పాస్టర్లు డాక్టర్ రెవరెండ్ పాలమాకుల ఫిలిప్, డాక్టర్ రెవరెండ్ నల్ల జాన్, బిఆర్ఎస్ నాయకులు ఉడుగుల కిష్టయ్య, మల్లిగారి రాజు, వి.తిప్పారపు విజయ్, కాంగ్రెస్ నాయకులు బోట్ల నర్సింగరావు, మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మల్లిగారి మధు, కుటుంబ సభ్యులు మిద్దెపాక డేవిడ్, స్టాలిన్, లెనిన్ తల్లి రావులమ్మ మంజుల తదితరులు పాల్గొన్నారు.

భూస్వాములు దేశ్‌ముఖ్‌ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన కాసం





నేడు కాసం కష్ణమూర్తి 18వ వర్ధంతి సభను విజయవంతం చేద్దాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్

నవతెలంగాణ-దేవరుప్పుల

భూస్వాములు, దేశ్ముఖ్లు గ్రామాల్లో పెత్తందారి తనంపై ఎదురు తిరిగి వారి గుండెల్లో రైళ్ల పరిగెత్తించిన విరోచితపోరాట యోధుడు ,రాష్ట్రపతి అవార్డు గ్రహీత కాసం కష్ణమూర్తి అని నేడు ఆయన 18వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని సీపీఐ (ఎం)పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశముఖ్‌ల విలాసాలకు అయ్యే ఖర్చు జనం నుండి బలవంతంగా వసూలు చేసేవారు. అది చూసిన కృష్ణమూర్తి ఫ్యూడల్ రాచరిక పాలనకు, కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించి దళాలుగా ఏర్పాడి ఈ ప్రాంత భూస్వాముల, దేశ్ముఖ్లను తరిమిన మహావీరుడు కాసం కృష్ణమూర్తి 18వ వర్ధంతి సభను మండలంలోని ఆయన స్వగ్రామం నీర్మాల గ్రామంలో మండల సీపీఐ(ఎం) కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు, అపార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి హజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, సానుభూతి పరులు, ప్రజాసంఘాలు పాల్గొని అయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంటి వెంకటరెడ్డి, పయ్యావుల భిక్షపతి, గద్దం యాదగిరి, కుస్నోత్ మాలు,ెడ్డిరాజుల నారాయణ, జాటోతు శ్రీను నాయక్, గోడిశాల రాములు , కాసర్ల యాదిరెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గానుగుపహాడ్ చిటకోడూరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలి

నేటి పాదయాత్రను జయప్రదం చేయాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బోడ నరేందర్

నవతెలంగాణ-జనగామ



పహాడ్ బ్రిడ్జి, చిటకోడూరు వాగుపై మినీ బ్రిడ్జి వడ్లకొండ దుర్గమ్మ గుడి రోడ్డు దగ్గర మినీ బ్రిడ్జి నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నేడు(గురువారం) చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ యాదవ్ కోరారు. ఈ మేరకు బుధవారం పాదయాత్రలకు సంబంధించిన కరపత్రాన్ని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో చిటకోడూరు వాగు పైన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ గానుగు పహాడ్, చిటకోడూరు రెండు ప్రాంతాలలో వాగుపై బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర గురువారం ఉదయం 8: గంటలకు గానుగు పహాడ్ చౌరస్తా నుండి ప్రారంభమై కలెక్టర్ కార్యాలయం వరకు సాగుతుందని తెలిపారు. చీట కోడూరు వాగుకి పైన ఉన్న రిజర్వాయర్ నిండి గేట్లు ఎత్తిన సమయంలో పారే నీటితో దాదాపు 10 గ్రామాల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. హాస్పటల్‌కు వెళ్లాలన్న ఆ సమయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే గానుగపాడు బ్రిడ్జి తెగిపోయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కనీసం అక్కడ మరమ్మత్తులు ప్రారంభించి మధ్యలోనే బిల్లులు రావడం లేదని కాంట్రాక్టర్ ఆనిర్మాణం పని మధ్యలోనే నిలిపివేశారన్నారు. కాని రోడ్డు మార్గాన అనేక గ్రామాల ప్రజలతో పాటు హుస్నాబాద్ కు వెళ్లే వాహనాలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని చెప్పారు. ఈవిధంగా వడ్లకొండ దుర్గమ్మ గుడి రోడ్డు దగ్గర పైనుండి వరద ఎక్కువైతే అక్కడ రాకపోకలు ఆగి ఎటు వెళ్ళాలో తెలియని పరిస్థితిలో వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో ఆ వాగు వరద తీవ్రం కావడం వల్ల అటు నుంచి వచ్చేటువంటి ఒక కారు వాగులోనే కొట్టుకపోయినటువంటి పరిస్థితి ఉందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఎమ్మెల్యే, అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు.గత బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన సొంత స్వార్థం కోసం అతని ఫామ్ హౌస్ కి రోడ్డు వేపించుకున్నాడు తప్ప ప్రజా రవాణాను పట్టించుకోలేదన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఈ బ్రిడ్జిని తొందర నిర్మించి ప్రజలకి ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉపేందర్, నాయకులు మచ్చ నరేందర్, గిట్టబోయిన కనకయ్య, రాము యాదవ్, సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అభినందన సభకు పటిష్ఠ ఏర్పాట్లు

అధికారులు సమిష్టిగా కలసి పనిచేయాలి

అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) పింకేశ్ కుమార్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు హైద్రాబాద్ వెళ్లే అభినందన సభకు పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే అభినందన సభ హైద్రాబాద్ లో ఆగస్టు 2న జరుగనున్న నేపథ్యంలో ఆ దిశగా సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్ లో అభినందన సభ సందర్భంగా చేపట్టే ఏర్పాట్లపై నియమించిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిండంతో జిల్లా నుండి 581 మంది పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు ఆగస్టు 2 న హైదరాబాద్ ఎల్.బి. స్టేడియం నందు ఏర్పాటు చేసే అభినందన సభకు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు వెళ్ళవలసి ఉన్నందున ఆర్.టి.సి బస్సుల ఏర్పాటు , లైజన్ అధికారుల నియామకం, భోజన సదుపాయాలు అలాగే ఐడి కార్డుల ఏర్పాటు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ అభినందన సభకు వెళ్లే సమయంలో ఎక్కడ కూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అలాగే సమిష్టిగా కలసి పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఈ. ఓ రాము, డి.ఏ. ఓ వినోద్ కుమార్, డి.సి.ఎస్.ఓ రోజారాణి, డి.ఎం. సివిల్ సప్లై ప్రసాద్, డి.ఎం.ఓ నరేంద్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజు, ఆర్టీసీ జనగామ డిపో మేనేజర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

టీజీ ఐఐసీ భూసేకరణ పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని మాణిక్యపురం గ్రామ సమీపంలో టీజీ ఐఐసి కంపెనీ నిర్మాణం కోసం భూసేకరణ స్థలాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం సందర్శించి పరిశీలించారు రైతులు కంపెనీ కోసం సహకరించి తమ భూములను కంపెనీకి ఇవ్వాలని కోరారు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు వీరి వెంట ఆర్డీఓ కొమురయ్య తాసిల్దార్ వినయలత కంపెనీ ప్రతినిధులు ఐకెపి సిసి శ్రీకాంత్ రెడ్డి రైతులు అంగన్వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.

బుర్ర మల్లేశం నామినేషన్ కు తరలిన పద్మశాలి నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రానికి చెందిన పద్మశాలి నాయకులు పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ వేస్తున్న సందర్భంగా పలువురు నాయకులు బుధవారం హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాకు చెందిన బుర్ర మల్లేశం రాష్ట్ర అధ్యక్షులుగా నామినేషన్ వేసినందుకు ఆయనకు మద్దతుగా తరలి వెళ్లామన్నారు ఆయన గెలుపు తధ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మంగళంపల్లి కష్ణమూర్తి మచ్చ నరేందర్ భేతి కష్ణమూర్తి గుండా కేశవులు వల్లాల రాములు కుండ హరికష్ణ లింగం పాండు బిక్షపతి పలువురు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజల హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కషి చేయాలన్నారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, ఆర్ఐ రవీందర్, పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని బండ్ల గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నేత దీప్తి గ్రూప్స్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం జనగామలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో పండ్లు బియ్యం పంపిణీ చేశారు. వృద్ధులతో మాట్లాడి వారి బాగోగులను తెలుసుకున్నారు. వారికి అండగా ఉంటానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి మల్లారెడ్డి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మామిడాల సిద్దయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని గ్రామానికి చెందిన రెయినోబో యూత్ అసోసియేషన్ సభ్యులు బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను మృతుడి కుమారుడికి అందజేశారు. ఈకార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అంకంరాజు, బోగం. అనూప్, జొన్నగొని రాజు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక

నవతెలంగాణ-మహబూబాబాద్

పాఠశాల విద్యార్థులకు నూతన చట్టాలు సైబర్ క్రైమ్స్, మూఢనమ్మకాలు ,బాల్య, వివాహాల పైన అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని ఎస్పీ సుధీర్ రామ్నాథ్ సూచించారు బుధవారం మహబూబాబాద్ జిల్లా కురవి ఏకలవ్య మోడల్ స్కూల్ లో చదువుతున్న బాల బాలబాలికలకు సామజిక అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. నూతన చట్టాలు,షీ టీం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ వాట్సాప్ కాల్ మాట్లాడవద్దని అన్నారు అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అపరచిత లింకులను ప్రెస్ చేయవద్దని వివరించారు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, రూరల్ సీఐ శరవయ్య, కురవి ఎస్.ఐ గోపి, స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ జ్యోతి, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



బురద రోడ్లపై నాట్లు వేసి నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా రోడ్లన్నీ బురదమయంగా మారి ప్రజలు మరియు వాహనదారులు స్కూలు పిల్లలు నడవడానికి చాలా ఇబ్బంది పడుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని వార్డు కౌన్సిలర్ మారినేని శ్రీదేవి రఘు ఆధ్వర్యంలో కాలనీవాసులు బుధవారం బురద రోడ్లపై వరి నాట్లు వేసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి రఘు మాట్లాడుతూ మున్సిపాలిటీ సమావేశంలో 23వ వార్డులో బురద రోడ్లను మరమ్మతు చేయించవలసిందిగా మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశంలో స్థానిక శాసనసభ్యులు మురళి నాయక్ మున్సిపాలిటీ అధికారులను కోరినప్పటికీ ఎటువంటి స్పందన లేదని అన్నారు తక్షణ మరమ్మత్త కోసం ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ సి డి ఎఫ్ నుంచి 5లక్షల రూపాయలు కేటాయించాలని కోరినారు. గత ప్రభుత్వం సిడిఎఫ్ నిధుల ద్వారా మంజూరు చేసిన వార్డుకు 50 లక్షల రూపాయల నిధులు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ చోరవ చూపించి విడుదల చేయించినట్లయితే వార్డులో రోడ్ల సమస్య చాలావరకు తీరుతుందని కావున ఎమ్మెల్య తక్షణం ఇట్టి నిధులు విడుదల చేయుటకు చొరవ చూపాలని కోరినారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు ప్రజలు కుమ్మరి కుంట్ల సత్యనారాయణ వేల్పుల నాగలక్ష్మి జర్పుల బాలు సలీమా శ్రీలత అనిత జ్యోతి శంకర్ పాల్గొన్నారు.



చెక్ డ్యాంపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని రాస్తారోకో

నవతెలంగాణ-గార్ల

స్థానిక రాంపురం సమీపంలో ఉన్న పాఖాల చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కట్టె బోయిన శ్రీనివాస్, టి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ లు డిమాండ్ చేశారు. పాకాల ఏటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ, టిఆర్ఎస్ పార్టీ ల అధ్వర్యంలో బుధవారం చెక్ డ్యాం సమీపంలో ప్రధాన రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ నూతన ప్రభుత్వం ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదని ఆవేదన వెలిబుచ్చారు. చెక్ డ్యాం పరిశీలన కు వచ్చిన జిల్లా కలెక్టర్ అద్వైత్వ సింగ్ కుమార్ సింగ్ కు ఈ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె.వెంకన్నరమేష్, నరసింహారావు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



లబ్ధిదారునికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులుగా కలిగి ఉండి 59సంవత్సరాల లోపు చనిపోయిన వారికి గ్రూప్ ఇన్సూరెన్స్ క్రింద మంజూరైన 50,000రూపాయల చెక్కును బుధవారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేయడం జరిగింది. మండలంలోని ఇర్సులాపురం గ్రామ పంచాయతీ చుంచు గురువమ్మా కుమారుడు చుంచు రంజిత్ కు సొసైటీ ఆవరణలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం సీఈఓ, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీ చెందిన టూ వీలర్ మెకానిక్ వల్లపుదాస్ యుగేందర్ అనారోగ్యంతో మతి చెందగా పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ మతదేహం పై పూల మాల లతో నివాళు లు అర్పించి మతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.

మెకానిక్ ల అధ్వర్యంలో ఆర్థిక సహాయం

మండల కేంద్రానికి చెందిన పలువురు మెకానిక్ లు,ఆటో మొబైల్ షాపు ల యజమానుల అధ్వర్యంలో యుగేందర్ మతదేహం పై పూల మాల లతో నివాళులు అర్పించి మతుడి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో టి.కొండల్ రావు,అజారుద్దిన్,నాని,సతీష్, నిఖిల్,అన్వర్, ఎల్లయ్య,సందీప్, భద్రం,అసిఫ్,సాయి తదితరులు ఉన్నారు.

విద్యార్థినిలకు షీ టీం అవగాహన సదస్సు

నవతెలంగాణ-గూడూరు



విద్యార్థినీలకు నూతన చట్టాల గురించి బాల్య వివాహాలు మరియు సైబర్ నేరాలు గురించి బుధవారం మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో పోలీస్ సీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గూడూరు సిఐ బాబురావు, సైబర్ క్రైమ్ సిఐ వెంకటేశ్వర్లు, షీ టీం ఎస్ఐ సునంద విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా మహిళల రక్షణ చట్టాలపై షీ టీం విధుల గురించి, మరియు గురించి ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, సైబర్ నేరాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం సాయిబాబా, అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది రమేష్,భరోసా లీగల్ అడ్వైసర్ సాహిత్య, మహబూబాబాద్ జిల్లా కళాజాత బంద సభ్యులు రాజు , తిరుపతి,గూడూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ బిక్షు నాయక్, కానిస్టేబుల్స్ అమ్రూ, మహేష్ పాల్గొన్నారు.

రాబోయే కాలమంతా ప్రజా పోరాటాలే...!

-సిపిఐ (ఎం)కేంద్రకమిటీ సభ్యులు జి నాగయ్య..

నేరడ సంతాప సభలో లక్ష్మికి ఘన నివాళి..

నవతెలంగాణ-మరిపెడ



రాబోయే కాలమంతా ప్రజా పోరాటాల కాలమేనని, ఈ బూర్జువా పార్టీలతో ప్రజల ఆశలు నెరవేరవని పూటకో పార్టీ, రోజుకో జెండా, గంటకొక అంగీలు మార్చినట్టు పార్టీలు మారుస్తున్న విధానాలతో ప్రజలు చితికి పోతున్నారని సిపిఐ (ఎం)కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. సమసమాజ స్థాపన కోసం పోరాడుతూ ప్రమాదవశాత్తు మృతి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యురాలు, జిల్లా ఐద్వా నాయకురాలు చలగొల్ల లక్ష్మి ఆశయా సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం కురవి మండలం నేరడ గ్రామంలో లక్ష్మి సంతాప సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నాయకులు లక్ష్మికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి జంగం ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సంతాప సభకు సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కమిటీ నాయకులు సూడి కష్టారెడ్డి, ఎం చుక్కయ్య, టీ స్కైలా బాబు, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్‌లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నాగయ్య మాట్లాడుతూ పెట్టుబడుదారి సమాజంలో దోపిడి ఉన్నంతకాలం ప్రజల కష్టాలు ఉంటాయని, ప్రజల కష్టాలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ బతికే ఉంటుందన్నారు. ఓట్లు, సీట్లు లేకున్నా సమ సమాజ స్థాపన కోసం కమ్యూనిస్టు పార్టీలు నిరంతరం ప్రజల కోసం పోరాడుతాయని నాగయ్య తెలిపారు.నేరడలో సిపిఎం పార్టీని నిలబెట్టుకోవడానికి లక్ష్మీ చేసిన త్యాగం మరువలేమన్నారు. పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు.

-నేరడలో సిపిఎం ఓనిప్పు రవ్వ : సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

మానుకోట భూస్వాముల జిల్లాలో నేరడ ఓ నిప్పు రవ్వ లాంటిదని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. ఎన్ని పార్టీలు వచ్చిన కదిలించలేవని సిపిఎంకు స్థానం లేకుండా చేయాలని కుట్రలు కుతంత్రాలు చేసి అక్రమ కేసులు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన బూర్జువా పార్టీలకు ప్రజలలో స్థానం లేకుండా పోయిందని ఆరోపించారు. నేరడ గ్రామంలో చెలగొల్ల లక్ష్మి కమ్యూనిస్టుగా సిపిఎం పక్షాన ఎన్నో ప్రజా పోరాటాలను రగిలించి నిర్వహించిన ఘన చరిత్ర ఈమెకు ఉందన్నారు. సారా వ్యతిరేక ఉద్యమం, వ్యవసాయ కూలీల పోరాటాలు, రైతాంగ ఉద్యమాలు, మహిళా హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన విప్లవ వనిత చెలగొల్ల లక్ష్మీ అన్నారు. లక్ష్మి తన కోసమే కాకుండా సమాజ అభివృద్ధి కోసం పనిచేస్తూ తన కుటుంబాన్ని చూసుకుంటూ, కమ్యూనిస్టు పార్టీని కాపాడిన గొప్ప వ్యక్తి లక్ష్మి అని కొనియాడారు. ఈ సంతాప సభలో లక్ష్మి భర్త మల్లయ్య కొడుకు పద్వి, కూతుర్లు ఝాన్సీ, జ్యోతి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునుగంటి రాజన్న, సుర్ణపు సోమన్న, అలవాల వీరయ్య, ఆకుల రాజు, ఐద్వా మహిళా సంఘం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు నున్న రాజ్యలక్ష్మి, మహబూబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందునూరి కవిత, గాడిపల్లి ప్రమీల, గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లా అశోక్, రాష్ట్ర నాయకులు కాడబోయిన లింగయ్య, ఉప్పనపల్లి నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, కుంట ఉపేందర్, గునుగంటి మోహన్, కుర్ర మహేష్, దుడ్డేల రామ్మూర్తి, దుండి వీరన్న, సిపిఎం కురవి మండల కార్యదర్శి ఎం కోటయ్య , గ్రామ పార్టీ నాయకులు కొండబతుల వెంకన్న, జక్కుల మల్లయ్య, దుస్స వెంకన్న, మట్టే ఉపేందర్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల వైద్య అరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలి

-ఆస్పత్రి ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-గార్ల:



ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్య కార్యకర్తలు, మండల వైద్యాధికారులు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్ళి సర్వే చేసి విష జ్వరాలు ప్రబలకుండా, సానిటేషన్, వైద్య సూచనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్వ సింగ్ కుమార్ ఆదేశించారు.మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, అంగన్ వాడి సెంటర్, రాంపురం చెక్ డ్యాం, ముల్కనూరు పి.హెచ్.సి ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిని క్షుణ్ణంగఅ పరిశీలించి వైద్యులు హన్మంతరావును రోగులకు అందిస్తున్న చికిత్సలను అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.ఎజిహెచ్ ఎస్ పాఠశాలలను తనిఖీ చేసి తరగతి గదిలోని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, పాఠశాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని త్రాగునీరు, విద్యుత్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని హెచ్ యం డి.కోటేశ్వరికి సూచించారు.అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం మెనూ ప్రకారం అందించాలని అంగన్ వాడీ టీచర్లను ఆదేశించారు. అనంతరం రాంపురం చెక్ డ్యాం ను సందర్శించి వరదనీటిని పరిశీలించారు.ఈ తనిఖీ లో తహసీల్దార్ రవీందర్ ఉన్నారు.

ఎస్సీ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాల నిర్మించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లాలో ఉన్న ఎస్సీ, బీసీ స్కూల్, కాలేజ్ సంక్షేమ హాస్టల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ స్వామి కి, ఎస్సీ సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ పూర్ణ కి వినతిపత్రం అందజేసారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో కొన్ని మండలాల్లో ఉన్న హాస్టళ్లకు భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. శిథిలావస్థకు చేరిన భవనాలలో హాస్టల్‌లో నిర్వహణ జరగడం వల్ల విద్యార్థులు ఆందోళన గురవుతున్నారని అన్నారు. దాంతోపాటు జిల్లాలలో కొన్ని కాళీ హాస్టళ్లకు సొంత భవనాలు లేవు అని అన్నారు... దాంతోపాటు చాలా హాస్టల్లో మంచినీటి సౌకర్యం సరిగ్గా లేదని అన్నారు. జిల్లాలోని సంక్షేమ హాస్టల్లో వార్డెన్లు సమయపాలన పాటించకుండా వివరిస్తున్నారని అలాంటివారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ జ్యోతిబసు కన్వీనింగ్ కమిటీ సభ్యులు రాకేష్ ,వీరేందర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

యాకయ్య, స్రవంతిల మృతి తీరని లోటు

సంతాపసభ లో ఘన నివాళి..

మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు సింధూర రవి

నవతెలంగాణ-మరిపెడ



వివిధ కారణాలతో ఇటీవల కాలంలో మతి చెందిన యాకయ్య, స్రవంతిల మరణం మున్సిపాలిటీకి తీరని లోటని మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర రవి నాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణంలో వారి చిత్రపటానికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్పర్సన్ సింధూర రవి నాయక్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో నాలుగో వార్డ్‌కు చెందిన వార్డు ఆఫీసర్ యాకయ్య ఖమ్మం రోడ్డు ప్రమాదంలో మతి చెందగా, వార్డ్ కౌన్సిలర్ మాచర్ల స్రవంతి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అకాలంగా మరణం చెందటం దురదష్టకరమన్నారు. వీరి మరణాలు మున్సిపాలిటీని దిగ్భాంతికి గురిచేసిందన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, ప్రగతి శ్రీపాల్ రెడ్డి, బాదావత్ శ్రీనివాస్, రేఖ లలిత వెంకటేశ్వర్లు, పానుగోత్ సుజాత వెంకన్న, బోడ పద్మ ఊరుగొండ శ్రీనివాస్, బానోత్ కిషన్ నాయక్, హతి రామ్ నాయక్, ఎడెల్లి పరుశురాములు, భయ్యా భిక్షం, గంధసిరి ఉపేంద్ర లింగమూర్తి, జాటోత్ కౌసల్య గణేష్, మున్సిపల్ మేనేజర్ ఎం సంపత్, కార్యాలయం సిబ్బంది ఏకలవ్య రాధిక, వీరన్న, జోత్స్న, ఆపరేటర్లు మణికష్ణ, అశోక రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు గుర్రాల రాములు, మంగీలాల్ నాయక్, హైమద్ అన్సారి, ఎస్ కే యాకూబ్ పాషా, వెంకట్ నారాయణ, శ్రీనివాస్ రావు, బిల్ కలెక్టర్లు కేలోత్ శ్రీనివాస్ నాయక్, బి గణేష్, మట్టే నాగరాజ్, రవి తోపాటు దివ్య తదితరులు ఉన్నారు.

వార్డు ఆఫీసర్ యాకన్న కుటుంబానికి ఆర్థిక సహాయం

రోడ్డు ప్రమాదంలో మతి చెందిన వార్డ్ ఆఫీసర్ యాకన్న కుటుంబానికి మరిపెడ మున్సిపాలిటీ తరఫున రూ :57, 500 లను ఆర్థిక సాయం అందించినట్లు మున్సిపల్ చైర్పర్సన్ గురువర్తి సింధూర తెలిపారు. బుధవారం దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలోని వారి ఇంటి వద్ద జరిగిన దశదినకర్మకు హాజరై వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భూక్య నంద నాయక్ , రెవెన్యూ మున్సిపాలిటీ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

శిశువులకు ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే త్రాగించాలని ప్రసవం అయిన వెంటనే వచ్చే ముర్రిపాలు పట్టించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి సూచించారు . ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు పురస్కరించుకొని జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ కాన్పు అయిన మొదటి కొద్ది రోజులు తల్లిపాలు చిక్కగా, పసుపు రంగులో ఉంటాయని, దీనిని ముర్రుపాలు లేదా కొలస్ట్రం అంటారని, ఇందులో ప్రోటీన్లు, రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని వీటికి తోడుగా విటమిన్ ఎ,బి లతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందని ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటివని ఇవి అమతంతో సమానమని ఆమె తెలిపారు. తల్లిపాల వారోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.



సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-గార్ల

ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్ అన్నారు.మండల పరిధిలోని ఆర్ బి ఎస్ కే టీం అధ్వర్యంలో గోపాలపురం గ్రామంలో ప్రైమరీ హెల్త్ స్కూల్, అంగన్ వాడి సెంటర్ లను బుధవారం తతనిఖీ చేశారు. పిల్లలందరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించి ప్రతి రోజు ఉదయం, సాయంత్రం మరుగుదొడ్లను శుభ్రం చేయాలని స్వీపర్స్ కు సూచించారు. సిహెచ్ డి వ్యాధితో బాధపడుతున్న అమ్మాయిని కౌన్సిలింగ్ చేసి వాళ్ల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని హెచ్ఎం ను ఆదేశించారు.ముల్కనూర్ పిహెచ్ సిని పరిశీలించి ఈడిడి జాబితాను అప్‌డేట్ చేస్తూ నార్మల్ డెలివరీ లు ఎక్కువగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికారిణి కె.మంగమ్మ, వైద్యులు సాయి లక్ష్మినవీన్ కుమార్, సిబ్బంది శ్రీ హరి, ఇస్మాయిల్,విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.



ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

ఇన్చార్జి ఎంఈఓ గుగులోతు రాము

నవతెలంగాణ-తొర్రూరు

సమాజ అభివద్ధిలో ఉపాధ్యాయుల సేవలు వెల కట్టలేనివని తొర్రూరు మండల ఇన్చార్జి ఎంఈఓ గుగులోతు రాము అన్నారు. డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చొల్లేటి రాజ సుకన్య పదవి విరమణ కార్యక్రమం బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఇన్చార్జి హెచ్ఎం సరిత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాజ సుకన్యను సహచర ఉపాధ్యాయులు, స్థానికులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఇన్చార్జి ఎంఈఓ రాము మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుల వల్ల సమాజం సన్మార్గంలో నడుస్తుందని గుర్తు చేశారు. రాజ సుకన్య అంకితభావం గల ఉపాధ్యాయురాలు అని, ఎంతోమంది విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దారని తెలిపారు. పదవి విరమణ ఉద్యోగానికేనని, సమాజానికి చేయవలసినదంతా ఇప్పుడు మొదలవుతుందని పేర్కొన్నారు. శేష జీవితం సమాజ సేవకు అంకితం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సునీత, సంధ్యారాణి, ప్రవీణ్ కుమార్, శిరీష, టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు కొలుపుల శ్రీనివాస్, సూరం ఉపేందర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



కష్టాలు, కన్నీళ్ల కు అండగా కమ్యూనిస్టులు

మతోన్మాద విధానాలను తిప్పి కొట్టేది ఎర్రజెండాని

సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

పేదలకు కష్టాలు కన్నీళ్లు ఉన్నంతకాలం కమ్యూనిస్టులు అండగా ఉంటారని మతోన్మాద విధానాలను తిప్పి కొట్టేది ఎర్రజెండా నే అని సిపిఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అన్నారు. బుధవారం కొత్త కలెక్టర్ ఆఫీస్ ఏరియా భూ పోరాట కేంద్రంలో బురుగుల లక్ష్మణ్ టీమ్ గుడివాసుల శాఖ సమావేశం సిపిఎం నాయకులు బురుగుల లక్ష్మణ్ అధ్యక్షన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా.. సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ మాట్లాడుతూ: కమ్యూనిస్టులు లేకుండా దేశం లేదని, కష్టాలు కన్నీళు ఉన్నంతకాలం ఎర్రజెండా ఎక్కడికి పోదని అన్నారు. మతోన్మాద విధానాలను తిప్పికొట్టేందుకు కమ్యూనిస్టు ఉద్యమం ప్రజల్లోకి ఎంత చొచ్చుకు పోతే అంత మంచిదని అన్నారు. ఓట్లు సీట్ల సంఖ్య ఎలా ఉన్న కమ్యూనిస్టులు లేకుండా దేశం బతికి బట్ట కట్టలేదని స్పష్టం చేశారు. భూమి పంచాలని కూలి రేట్లు పెంచాలని ఎస్సీ ఎస్టీలు స్త్రీలకు హక్కులు కల్పించాలని పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు బానోత్ వెంకన్న శాఖ సభ్యులు బండోజు సునీత, కొండ దుర్గ భవాని, సిరిమర్తి వేణు, విష్ణు, గువ్వల రాజలక్ష్మి, బుర్గుల జానకి, అజ్మీర జ్యోతి,పత్తి వెంకన్న, లింగాల అనుష, ఎస్.కె జెరిన, ఎస్ మని, భూక్యా రాజేశ్వరి, ఏర్పుల ఉమ, కనుమరుగుల ఉమా, కొమ్మ లక్ష్మి, నోముల పూర్ణిమ, సరిత, వసంత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గీతా కార్మికుడు మృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని అరిపీరాల గ్రామానికి చెందిన గీతా కార్మికుడు రాయిపల్లి పెద్ద సోమయ్య(64) గత మూడు రోజుల క్రితం వత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా అనుకోకుండా పొరపాటున కాలుజారి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన చుట్టుపక్కల వారు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ సీరియస్‌గా ఉండడంతో హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్‌కు తీసుకువెళ్లి చికిత్స చేస్తున్న క్రమంలో మంగళవారం రాత్రి మతి చెందారు. కుమారుడు రాయిపల్లి యాకయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోలీసుల ముమ్మర తనిఖీలు

నవతెలంగాణ-వాజేడు

మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా వెంకటాపురం సీఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో చీకుపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై వాహన తనిఖీలు చేశారు. వచ్చి పోయే ప్రతి ఒక్క వాహనదారున్ని క్షున్నంగా పరిశీలించి, వారి వివరాలు తెలుసుకోని, అనుమానితుల గురించి ఆరా తీశారు. మావోయిస్టులకు ఎవరు సహకరించొద్దని సూచించారు. ఎవరైనా సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్సై రుద్ర హరీష్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌కి తగ్గిన వరద

85గేట్లు ఎత్తివేత.. 5లక్షల25వేల 930 క్యూసెక్కుల నీటి విడుదల

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు తగ్గుముఖం వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద ప్రవాహం తగ్గడంతో తగ్గడంతో బుధవారం మేడిగడ్డ బ్యారేజీకి 5లక్షల25వేల25వేల930 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు 85గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువదులుతున్నారు. అన్నారం బ్యారేజీకి 6600 నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో పదులుతున్నారు. భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండడంతో ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తము చేస్తున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి తగ్గుముఖం పట్టింది. బుధవారం సాయంత్రం వరకు 9,870 కొనసాగుతుంది

హనుమకొండ

గంజాయి, డ్రగ్స్ నిర్మూలన లో యువత భాగస్వామ్యం కావాలి

హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-నయీంనగర్



సమాజాభివద్ధికి ఆటకంగా మారిన గంజాయి, డ్రగ్స్, మాదక, ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని హనుమకొండ ఏసీపి దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ ఏసీబీ కార్యాలయంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన 'డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు' అనే పోస్టర్ ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్న వయసులోనే యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, తల్లిదండ్రులు వారి మీద పెట్టుకున్న అనేక ఆశలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం నగరంలో విస్తతంగా తనిఖీలు జరుగుతున్నాయని, యువత చెడు వ్యసనాలకు పాల్పడి జైల్ పాలు కావద్దని, కోరారు. నగరంలో గంజాయి, డ్రగ్స్, ద్రవ్యాల వినియోగం జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా కమిటీ సభ్యులు సముద్రాల అనిల్, నవీన్ పాల్గొన్నారు.

విద్యార్థులే వ్యాధుల నిర్మూలన ప్రచారకర్తలు

మర్కజీ హైస్కూల్ లో విద్యార్థులకు డెంగీ మలేరియా వ్యాధుల నిర్మూలన పై అవగాహన

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



విద్యార్థులే వ్యాధుల నిర్మూలన ప్రచారకర్తలని వరంగల్ మహానగర పాలక సంస్థ బయాలజిస్ట్ మాధవరెడ్డి అన్నారు బుధవారం బల్దియా పరిధి హనుమకొండ లోని మర్కజీ హైస్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు డెంగీ మలేరియా వ్యాధుల నిర్మూలన అవగాహన కోసం జీ డబ్ల్యు ఎం సి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బయాలజిస్ట్ మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగించాలని బల్దియా కమీషనర్ ఆదేశాల మేరకు ఇట్టి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దోమలు ఈగలు వంటి చిన్న ప్రాణులే మనుషులకు పెద్ద నష్టాన్ని కలుగజేస్తాయని ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో పిల్లలు ప్రధాన పాత్ర పోషిస్తారని వారి ఇండ్లలో అవగాహన కలిగించడం ద్వారా వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని ఇళ్లలో వాడి పాడేసిన కొబ్బరి బొండాలు పూల కుండీలు కూలర్లు టైర్ల లలో నీరు నిల్వ ఉండడం వల్ల దోమ లార్వాలను అభివద్ధి చెందుతాయని ప్రతి రెండు రోజులకు ఒకసారి నిల్వ ఉన్న నీటిని తొలగించాలని ఈగల ద్వారా టైఫాయిడ్ నీళ్ళ విరేచనాలు జిగట విరేచనాలు వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని అందువల్ల వ్యక్తిగత పరిశుభ్రత అవసరం అని ప్రస్తుత సమయం లో కుక్కలు తీవ్ర ఉద్రేక స్థితిలో ఉంటాయని వాటిని తదేకంగా చూడటం నిద్రిస్తున్న కుక్కలపై రాళ్ళు విసరడం చేయకూడదని ఒకవేళ కుక్క కరిస్తే అట్టి ప్రాంతంలో సబ్బు నీటితో కడగడం వల్ల 80-90 % రాబిస్ వైరస్ ను నిరోధించవచ్చని కోతులకు సంబంధించిన సమాచారం అందజేస్తే కార్పొరేషన్ ద్వారా పట్టుకొని అటవీ ప్రాంతాలకు తరలిస్తారని బయాలజిస్ట్ తెలిపారు.మెటర్నిటీ వైద్యురాలు డాక్టర్ గీత మాట్లాడుతూ డెంగీ సంబంధిత లక్షణాలు ఉంటే తెలియజేస్తే సకాలం లో వైద్యం అందించడం ద్వారా ప్రాణాలు కాపాడ వచ్చునని తెలిపారు.అనంతరం డెంగీ మలేరియా నిర్మూలించాలని కోరుతూ బ్యానర్ లు ప్లకార్డులు ప్రదర్శిస్తూ విద్యార్థిని విద్యార్థులు మలేరియా శానిటేషన్ సిబ్బంది అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ హెల్త్ ఇన్స్పెక్టర్ బలభద్ర రవి,ప్రధానోపాధ్యాయులు జీవి రామారావు ఏ ఎన్ ఓ డా.వాసు హెల్త్ అసిస్టెంట్ చీకటి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

కేయూ అధ్యాపకురాలు శైలజకు మద్రాస్ ఐఐటి వారి ప్రశంస పత్రం అందజేత

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ కో ఎడ్యుకేషన్ ఈ.సి.ఈ విభాగ ఒప్పంద అధ్యాపకురాలు దాసరి శైలజ మద్రాస్ ఐ.ఐ.టి వారి ప్రశంసాపత్రం అందుకునట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మహేందర్ వెల్లడించారు, దాసరి శైలజ భారత ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో స్వయం పోర్టల్ ద్వార "నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ యెన్హన్సేడ్ దేశం లోని ప్రతిష్టాత్మక ఐ.ఐ.టి ల అధ్వర్యంలో ఆన్లైన్ లో నిర్వహిస్తున్న ఆన్లైన్ సర్టిఫికేషన్ కోర్సులు 13 పూర్తీ చేసినందుకు గాను దాసరి శైలజకు మద్రాస్ ఐ.ఐ.టి. ద్వార ప్రశంసా పత్రం అందినట్టు తెలిల్పారు, శైలజ 86 వ స్థానం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం లో 2024 వ సంవత్సరానికి వచ్చినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ వి. మహేందర్ తెలిపారు, దాసరి శైలజ ను రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, విభాగ అధిపతి డాక్టర్ కే. భిక్షాలు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

నెంబర్ ప్లేట్ లేని వాహనం నడిపిన నలుగురికి జరిమానా

నవతెలంగాణ - శాయంపేట

నెంబరు ప్లేటు లేని వాహనాలు నడిపిన కేసులో నలుగురికి 2,500 చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్ తెలిపారు. శాయంపేట మండలానికి చెందిన సాధు నాగరాజు, తోడేటి లోకేష్, ఓర్సు శ్రీనివాసు, మెరుగు అనిల్ లు ఈనెల 30న నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడపడంతో క్రైమ్ నెంబర్ 18/23, 34/23, అండర్ సెక్షన్ 420, 511 ఐపిసి కేసు నమోదు కాగా, అట్టి కేసులలో పరకాల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ లింగం శాలిని ట్రయల్ జరిపి అందులో ఉన్న నలుగురు నేరస్తులకు ఒక్కొక్కరికి 2,500 చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపితే జైలుకు పంపిస్తామని జడ్జి వార్నింగ్ ఇచ్చినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం

మున్సిపల్ కమిషనర్, కుడా వైస్ చైర్మన్ అశ్విని తనాజీ వాకాడే

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

36 ఏండ్లు కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ లో వివిధ హోదాలో ఎలాంటి మచ్చ లేకుండా స్వామి గౌడ్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్, కుడా వైస్ చైర్మన్ అశ్విని తనాజీ వాకాడే హాజరై మాట్లాడారు. పట్టణ అభివద్ధి లో స్వామి గౌడ్ మార్క్ కనిపిస్తుందన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబానికి సమయం కేటాయించాలని సూచించారు. ఆయురారోగ్యాలతో జీవించాలని, భవిష్యత్ లో కుడా అభివద్ధి కి ఎలాంటి సేవా కావాలన్న అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువు మిత్రులు, కుడా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వీఆర్ఏ వాటదారుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-తొర్రూరు

వీఆర్ఏ వాటాదారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణ కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు బాధితులు బుధవారం నిరసన చేపట్టారు.అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పురాతన కాలం నుండి గ్రామంలో వీఆర్ఏలు సమాన వాటదారులుగా కొనసాగుతుండగా తాతలు, తండ్రులు వారి వారసులు సమాన భాగాలుగా కొనసాగుతూ వచ్చారని అయితే గత సంవత్సరం స్థానిక ఆర్డీవో, తహసిల్దార్‌లు వీఆర్ఏ పట్టేదారులు, వాటాదారులకు నోటీసులు పంపించి వాటా దారులమైన మాతో సంతకం చేయమని మమ్మల్ని అడగగా మాకు ఉద్యోగమే బ్రతుకు తెరువు, ఉద్యోగం లేకుంటే మాకు జీవనాధారం లేదని తెలిపామన్నారు. దీంతో మీ ఉద్యోగం ఎక్కడికి పోలేదని మేమే బాధ్యత తీసుకుంటామని అప్పుడు అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు కోరారు. కానీ ప్రస్తుతం మా వాటా,ఉద్యోగం గురించి ఆర్డిఓ, ఎమ్మార్వోలను అడిగితే మాకు సంబంధం లేదని అంటున్నారని వాపోయారు. కావున మాకు రావాల్సిన జీతం డబ్బులు, మా వాటా మాకు ఇప్పించాలని వారు జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ వాటాదారులు షేక్ షరీఫ్, చెట్టబోయిన రామచంద్రు, చెట్టబోయిన సంతోష్, రవీందర్, సాయి, హుస్సేన్, జానీ, కాసిం, సైదా,మోయినోదిన్ తదితరులు పాల్గొన్నారు.

దేవేందర్ అక్రమ అరెస్టును ఖండించండి

నవతెలంగాణ-బయ్యారం:

పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ను మంగళవారం రాత్రి అక్రమంగా అరెస్టు చేశారని, తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్యు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడిఎస్యు నాయకులు సిద్దు, వినేష్, ప్రకాష్ లు మాట్లాడుతూ..కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్లో 30% నిధులు కేటాయించమంటే 7.3% తక్కువ నిధులు కేటాయించడం సిగ్గుచేటని అన్నారు. తక్కువ నిధులు కేటాయించడంలో భాగంగా పిడిఎస్యు, పివైఎల్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పిలుపునివ్వడం జరిగిందని, అసెంబ్లీ ముట్టడిస్తారేమో అని రాష్ట్ర ప్రభుత్వం పిడిఎస్యు నాయకులను అరెస్టు చేయించారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి భయం లేకుంటే అసెంబ్లీ ముట్టడిస్తున్న విద్యార్థి నాయకులను ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి నిధులు పెంచాలని,



పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, ఉద్యోగాల ఖాళీల పై అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమానికి నిర్వహిస్తామని హెచ్చరించారు.

పూణెం లింగన్న ఆశయ సాధన కోసం పోరాడుదాం..



నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని వెంకట్రాంపురం దొరన్న స్మారక భవనంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటి నాయకులు అమరుడు లింగన్న వర్ధంతి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ నాయకులు రామచంద్రుల మురళి అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..లింగన్న దోపిడీ, పీడన, అణిచివేత లేని, అంతరాలు లేని అందరు సమానంగా బతికే నవ సమాజం కోసం పోరాటం చేశాడని పేర్కొన్నారు. ఆదివాసి గిరిజనులను ఐక్యం చేసి పోడు భూముల రక్షణ కై అలుపెరుగని పోరాటం చెసాడని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, సింగరేణి ఓపెను కాస్టులను నిలుపుదల కై ఉద్యమించాడని కొనియాడారు. తను నమ్ముకున్న పేద ప్రజల కొరకు తన ప్రాణాలను త్రుణప్రాయంగ అర్పించాడని, జల్, జమిన్, జంగిల్ హమారా అని, అడవి పైన ఆదివాసీ హక్కుల కోసం ఉద్యమం చేసినా గొప్ప యోధుడు అని, అతని ఆశయాల, సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లం సోమక్క, నందగిరి సత్యం, వల్లాల బిక్షం, కొండా సాయమ్మ, అజ్మీర రాజు తదితరులు పాల్గొన్నారు..

ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ ప్రమోషన్లలో న్యాయం చేయాలి: డీటీఎఫ్

నవతెలంగాణ-నెల్లికుదురు

ఎల్ ఎఫ్ ఎల్ హెడ్ మస్టర్ ప్రమోషన్ కోల్పోయిన పెరుమాండ్ల యాదగిరి అనే ఉపాధ్యాయుడికి తిరిగి హెడ్మాస్టర్ ప్రమోషన్ గా తిరిగి ఇచ్చి న్యాయం చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ డిటిఎఫ్ మండల అధ్యక్షుడు మండల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు తెలిపారు బుధవారం ఆయన మాట్లాడుతూ 18 మందికి ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ ప్రమోషన్లు ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు విడుదల చేశారు. జూలై 25 తేదీన జిల్లాలోని అర్హత గల 18 ఉపాధ్యాయులను ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ ప్రమోషన్లకు అప్లై చేసుకుని సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి వారి నుండి అంగీకార పత్రాలు తీసుకొని 28 జూలై 2024 రోజున ప్రమోషన్ పోస్టులకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోమని మహబూబాబాద్ డిఈఓ ఆదేశాలు జారీ చేశారు అని అన్నారు. ఎస్ జి టి ఎంపీ యుపిఎస్ శ్రీరామగిరి కి చెందిన పెరుమళ్ళ యాదగిరి నీ మహబూబాబాద్ డీఈఓ ప్రకటించిన సీనియార్టీ లిస్టులో 18వ వ్యక్తి, ప్రమోషన్ రావలసిన వ్యక్తి ,వెబ్ ఆప్షన్స్ పెడుతున్నప్పుడు డీఈఓ చూపించిన 18 పోస్టులకు గాను 17 పోస్టులే వెబ్ ఆప్షన్ లలో కనిపిస్తున్నాయి. 18వ వ్యక్తిగా, ప్రమోషన్ తీసుకోవలసిన వ్యక్తిగా 18వ పాఠశాలలు ఖాళీగా చూపించడం లేదని డిఇఓ ఆఫీస్ సిబ్బందిని అడిగితే ఎడిట్ ఆప్షన్ ఇచ్చేటప్పుడు ఒక పాఠశాలను 18వ పాఠశాలగా చేరుస్తామని చెప్పి చేర్చలేదు. ఈ కారణంగా 18వ వ్యక్తిగా ప్రమోషన్ పొందవలసిన వ్యక్తిగా అర్హత కలిగి ఉండి కూడా యాదగిరి గారు ప్రమోషన్ను కోల్పోయాను. డిఇఓ మహబూబాబాద్ ఆఫీసులో జరిగిన సాంకేతిక తప్పు కారణంగా పెరుమాండ్ల యాదగిరి ప్రమోషన్ కోల్పోయారు. జిల్లా విద్యాశాఖ అధికారికి కూడా వినతి పత్రానికి అందించామని అన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ యంత్రాంగం జరిగిన నిర్లక్ష్యం వీడి యాదగిరి కి ఆన్లైన్లో 18వ పాఠశాలలను చూపించి ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ విషయంలో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె కష్ణమూర్తి జిల్లా కౌన్సిలర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైం మోసాల పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-గార్ల:



ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ ల వినియోగం లో సైబర్ క్రైం మోసాలు అధికంగా ఉన్నాయని ఈ మోసాల పట్ల విద్యార్థులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై జీనత్ కుమార్ అన్నారు. స్థానిక కస్తూరి భా గాంధీ పాఠశాలలో పోలీసుల అధ్వర్యంలో సైబర్ క్రైం మోసాల పై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జీనత్ కుమార్ మాట్లాడుతూ బలహీనతలను అసరగా చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని,బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని ఓటిపి నెంబరు తెలుసుకుని బ్యాంకు ఖాతా లోని నగదు ఖాళీ చేస్తున్నారని అన్నారు.ఉద్యోగాలు ఇప్పిస్తామని లక్షల్లో ఆఫర్ ఇచ్చి మోసం చేయడం,లోన్ యాప్ లు అంటూ లింక్ లు పంపి క్లిక్ చేయమని బ్యాంక్ ఖాతాలు ఖాళీ చేయడం వంటి సైబర్ నేరాలు రోజుకు రోజు పెరుగుతున్నాయని వాటిపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉంటేనే సైబర్ నేరాలు నిరోధించడానికి అవకాశం కలుగుతుందని చెప్పారు.మహిళలు, చిన్నారులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరాల పై విద్యార్థులు అవగాహన ఏర్పరచుకొని తల్లిదండ్రులకు,పరిసర ప్రాంతాల ప్రజలకు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శ్యామ్, రాము,ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఘనంగా పదవి విరమణ అభినందన సభ

నవతెలంగాణ-దంతాలపల్లి



మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న మధ్యల చంద్రమౌళి పదవి విరమణ పొందడంతో బుధవారం పదవి విరమణ అభినందన సభ కార్యక్రమాన్ని కుమ్మరి కుంట గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు బద్రి నారాయణ, ఎంఈఓ రాములు మాట్లాడుతూ.... ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కి పదవి విరమణ అనేది సహజమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, ఎంఈఓ రాములు, కాంప్లెక్స్ హెచ్ఎం వేణు మాధవరెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ శ్రీదేవి, బుచ్చయ్య చంద్రశేఖర్, గునిగంటి శ్రీనివాస్, చంద్రమౌళిని, రాములు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ నాయకుడి ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-గార్ల:

విద్య రంగంలో ఉన్న సమస్యలు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పిడి యస్ యు,పివైఎల్ ల అధ్వర్యంలో తలపెట్టిన ఛలో హైదరాబాదు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న పివైయల్ జిల్లా కార్యదర్శి సిహెచ్. గణేష్ ను పోలీసు లు బుధవారం ముందస్తు అరెస్టు చేసి పోలీసు స్టేషను లో పోలీసు ల అదుపులో ఉంచారు. ప్రజా పాలన ప్రభుత్వం లో అందోళన కారులను ముందస్తు అరెస్టులు చేయడం పట్ల పలు యువజన సంఘాలు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్నాయి.

ఎమ్మెల్యే కనకయ్యపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

నవతెలంగాణ-గార్ల

ఇల్లందు నియోజకవర్గ ప్రదాత ఎమ్మెల్యే కోరం కనకయ్య పై తప్పుడు ప్రచారం చేస్తున్న కొందరు స్దానిక కాంగ్రెస్ నాయకులు తమ తీరు మార్చుకుని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి దోహదపడాలని కాంగ్రెస్ మండల నాయకులు బానోత్ రవి హితవు పలికారు.మండలంలోని పుల్లూరు గ్రామంలో బుధవారం జరిగిన పుల్లూరు ఉమ్మడి పంచాయతీ గ్రామాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ను కించపరిచే విధంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే కనకయ్య తీరుపై రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి పిర్యాదు చేస్తామని ప్రకటించిన సినియర్ కాంగ్రెస్ నాయకులు అని చెప్పుకునే కొందరు నాయకులు కాంగ్రెస్ పార్టీ కి ఏమి సేవలు చేసారో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు.ఉమ్మడి పుల్లూరు పంచాయతీ ని అన్ని రకాలుగా అభివద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే కోరం కనకయ్య ది అని అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా పని చేసే మీరు ఎమ్మెల్యే కనకయ్య ను విమర్శించే అర్హత లేదని,ఇకనైనా గ్రూపు రాజకీయాలు మాను కోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్, ఎంపిటీసి దార్నం ముత్తయ్య, నాయకులు బి.భాను,మంగీలాల్ తదితరులు ఉన్నారు.



వరంగల్-ములుగు

విద్యార్థులకు మెటీరియల్స్ పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టై ,బెల్టులు, మెటీరియల్ను బుధవారం పంపిణీ చేశారు. పాఠశాలకు చెందిన 150మంది విద్యార్థులకు పదివేల రూపాయల విలువైన మెటీరియల్ను నెక్కొండకు చెందిన శ్రీ రాజరాజేశ్వర స్టోన్ క్రషర్ యజమాని బుచ్చిరెడ్డి అందించినట్లు హెచ్ఎం రంగారావు చెప్పారు. అలాగే పాఠశాల కు బీరువా అందించినట్లు చెప్పారు. విద్యార్థులకు మెటీరియల్ అందించిన దాతకు విద్యార్థులు కతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సూపర్వైజర్ మధుకర, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నెక్కొండ

వర్షాకాలం సీజన్లో వర్షాలతో దోమలు, ఈగల వల్ల ప్రభలే వ్యాధుల పట్ల ప్రజలు , తండావాసులు అప్రమత్తంగా ఉండాలని నెక్కొని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుమన్ అన్నారు. మండలంలోని రెడ్లవాడ, వెంకట్రాం తండాలో బుధవారం వైద్యాధికారి, డాక్టర్ మౌనిక, వైద్య సిబ్బందితో కలిసి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య శిబిరంలో పలువురికి పరీక్షలు చేశారు. ఈ వర్షాకాలం సీజన్లో దోమలతో ప్రభలే వ్యాధుల పట్ల ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. సీజనల్ క్యాంపు లో 60 మందికి జ్వరాలు, బిపి షుగర్, పరీక్ష చేసి ఉచితంగా మందుల పంపిణీ చేసినట్లు చెప్పారు. అలాగే కోళ్ల ఫారాల వద్ద పనిచేసే వ్యక్తులకు సైతం పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయొద్దు

నవతెలంగాణ-వాజేడు

సీజనల్ వ్యాధుల పట్ల,అప్రమత్తంగా ఉండాలని వాజేడు వైద్యఅధికారి డాక్టర్ మహేందర్ సూచించారు. బుధవారం వాజేడు మండల శివాలయం వీధి, పూసురు,కొత్త గుడిసెల కేంద్రం వద్ద, పేరూరు వైద్య శాల పరిధిలో దుబ్బగూడెంలో డాక్టర్ రహీల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అనారోగ్యంతో వున్న వారికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని, ప్రతి ఒక్కరు వ్యక్తి గత శుభ్రత పాటించాలని, ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అనారోగ్యానికి గురైతే వెంటనే ప్రభుత్వ హాస్పిటల్‌కి రావాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాశాఖ నిర్లక్ష్యం వల్ల హెచ్ఎం ప్రమోషన్ కోల్పోయిన ఉపాధ్యాయుడు

ఆన్‌లైన్ 18వ నెంబర్ స్కూల్ నమోదు చేసి రావాల్సిన ప్రమోషన్ ఇప్పించి నాకు న్యాయం చేయాలి

శ్రీరామగిరి గ్రామ యుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు యాదగిరి

నవతెలంగాణ-నెల్లికుదురు

జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల లెఫ్ట్ ఓవర్ ప్రమోషన్ పొందలేక పోయానని శ్రీ రామగిరి గ్రామ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు పెరుమాండ్ల యాదగిరి తెలిపాడు బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఉపాధ్యాయుల కు ప్రమోషన్ కల్పించిది. జిల్లా విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యం వల్ల ప్రమోషన్ కోల్పోవాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు ఇటీవల ప్రభుత్వం లెఫ్ట్ అవర్ ప్రమోషన్ లో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో అన్ని సబ్జెక్టులతో పాటు పిఎస్ హెచ్ఎం పోస్టుకు 1:1 నిష్పత్తిలో ఉపాధ్యాయులను సెలెక్ట్ చేసినారు అందులో భాగంగా పిఎస్ హెచ్ఎం పోస్టులు జిల్లా వ్యాప్తంగా 18 ఉన్నాయని తెలిపారు 18 మంది ఉపాధ్యాయులను సెలెక్ట్ చేశారని తెలిపారు అందులో నేను 18వ వ్యక్తిని అన్నారు ఆన్లైన్లో వెబ్ ఆప్షన్ ఇస్తున్న సమయంలో 18 మంది ఉపాధ్యాయుల పేర్లు, 17 పాఠశాలల పేర్లు మాత్రమే ఆన్లైన్లో కనిపించాయని అన్నారు దీంతో 18 పాఠశాల పేర్లు చూపించకపోవడంతో నేను హెచ్ఎం గా ప్రమోషన్ కోల్పోయే పరిస్థితి జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల నెలకొన్నదని అన్నారు దీంతో వెంటనే జిల్లా విద్యాశాఖ కార్యాలయం కు సమాచారాన్ని అందించామని అన్నారు. దీనికి త్వరలోనే మరొక స్కూళ్లను కలుపుతున్నాం టైం పడుతుంది అని పలుమార్లు చెప్పారు అని అన్నారు కానీ వెబ్ ఆప్షన్ లో ఇచ్చే టైం అయిపోయే వరకు కూడా మరొక స్కూళ్లను అలాట్ చేయకపోవడంతో నాకు వచ్చే ప్రమోషన్ కోల్పోయానని తెలిపారు దీని వల్ల మొదటి 17 మందికి ప్రమోషన్లు అలట్ చేయబడిందని అన్నారు ఇంకొక స్కూలును అలాట్ చేసినట్లయితే నాకు ప్రమోషన్ వచ్చేదని అన్నారు ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వదిలి నాకు 18వ స్కూలును ఆన్లైన్లో నమోదు చేసి నాకు రావాల్సిన ప్రమోషన్ ఇప్పించాలని కోరుతున్నట్లు తెలిపారు.

వాటర్ ట్యాంక్ బహుకరణ..

ఎన్ ఆర్ ఐ తాళ్ళపెల్లి శ్రావ్య రాజు



నవతెలంగాణ-నడికూడ:

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం ఆర్వో వాటర్ ను నిల్వ చేయడం కోసం లండన్ లో ఉంటున్న వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రాజు శ్రావ్య దంపతులు వారి అక్క కీర్తిశేషులు తాళ్ల పెళ్లి హైమా జ్ఞాపకార్థం సుమారు పదివేల విలువ గల 200 లీటర్ల సామర్థ్యం గల స్టైన్లెస్ స్టీల్ వాటర్ ట్యాంక్ ను చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు బుధవారం పిఆర్టియు హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మందల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు దాతలు ముందుకు రావాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ లండన్ లో ఉంటు ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ట్యాంక్ అందజేసిన తాళ్లపల్లి రాజు శ్రావ్యా దంపతులకు కతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఫలిత మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకొని ఎన్నారైలు ప్రభుత్వ పాఠశాలకు, విద్యార్థులకు వారికి తోచిన విధంగా సహాయం చేయాలని అన్నారు. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అచ్చ సుదర్శన్ కు పిఆర్టియు సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు గొట్టేముక్కుల శ్రీనివాస్ రెడ్డి, మండల శాఖ ప్రధాన కార్యదర్శి కటుకొజ్వాల సతీష్, పరకాల మాజీ మండల శాఖ అధ్యక్షులు మోడెం రాజేందర్ బాబు, అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మీ ,నందిపాటి సంధ్య, విద్యా వాలంటీర్లు బాబురావు, పరిషవెని జ్యోతి, ఐఆర్పి రమేష్ పాల్గొన్నారు.